

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 10 డిసెంబర్ 2024 15 పేజీలు


### హైకోర్టు తీర్పు

## రమేష్ బాబుకు చెంపపెట్టు లాంటిది

- నా పోరాటం ఫలించింది.. న్యాయం గెలిచింది
- చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతాం..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**సూర్య వేములవాడ**

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. పౌరసత్వం కేసులో రమేష్ చేసిన పిటిషన్‌ను హైకోర్టు రద్దు చేసింది. చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడిగా తీర్పు ఇచ్చింది. ఆ దేశ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని హైకోర్టు వెల్లడించింది. కోర్టును తప్పుదోవ పట్టించినందుకు గాను జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. అందుకు గాను చెన్నమనేని రమేష్ పిటిషన్ను డిస్మిస్ చేస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. దాంతో పాటు చెన్నమనేనికి రూ.30 లక్షల భారీ జరిమానా విధించింది. అందు లో నుంచి ఆది శ్రీనివాస్ కు రూ. 25 లక్షలు, లీగల్ సర్వీస్ అథారిటీకి రూ.5 లక్షలు నెలరోజుల్లో చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా చేస్తున్న న్యాయపోరాటానికి నేడు ముగింపు వచ్చిందని పేర్కొన్నారు..ఇన్నేళ్లుగా చేసిన న్యాయ పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..గతంలో అనేక సార్లు తీర్పు వచ్చిన న్యాయస్థానాలను మోసం చేస్తూ వచ్చారని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో (మిగతా 2లో)

### పుట్టిన ప్రతి ఆడపిల్ల పేరు మీద

## రూ.10 వేలు డిపాజిట్.. పథకం కాదు బాధ్యత..

- ఆదర్శంగా నిలుస్తోన్న గ్రామం

**సూర్య గంగాధర**

పుట్టి పెరిగిన ఊరు అందరికీ ప్రత్యేకం. కానీ ఇప్పుడు ఉన్నత చదువులని, ఉద్యోగాలని పుట్టిన ఊరిని, అయినవాళ్లందరినీ వదిలి ఎక్కడెక్కడో బతుకుతున్నాం. అలాంటి వాళ్లను సొంతూరిని గురించి కదిలిస్తే.. అటు కళ్లల్లో నీళ్లు, ఇటు మదిలో ఊసుల ఊట ఇట్టే పొంగుతుంది. అందుకే ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో.. "నా ఊరే నా బలం, నా బలగం.." అని ఇప్పటికీ చెప్పేవాళ్లు చాలా మందే ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అదే కోవలోకి వస్తుంది ఈ ఊరు కూడా. ఊరంతా ఏకమై.. ఒకే కుటుంబమై.. కష్టమొచ్చిన ప్రతి కుటుంబానికి బలమై.. బలగమై.. బాధ్యతగా నిలబడుతోంది. ముఖ్యంగా ఊరిలో పుట్టిన ప్రతి అమ్మాయికి ఊరే మేనమామగా మారి అండగా నిలుస్తోంది. పుట్టిన ప్రతి ఆడపిల్ల పేరు మీద పదివేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ.. భరోసా కల్పిస్తోంది. ఇలాంటి ఊరుకూడా ఉంటుందా అనేలా అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఈ గ్రామం ఎక్కడో కాదు.. మన తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోనే ఉంది.



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండాయిపల్లి గ్రామం.. రాష్ట్రానికే కాదు దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామమంతా పంటపొలాలతో పచ్చగా ఉంటుంది. చుట్టూ కొండలతో ఎంతో హాయిగా ఉంటుంది. ఆ గ్రామంలోనే వాతావరణంలాగే.. అక్కడి మనుషులు కూడా ఎంతో స్వచ్ఛంగా ఉంటారు. అయితే.. కొండాయిపల్లి గ్రామంలో.. పెంటయ్య దంపతులు ఉండేవారు. వాళ్లకు ఇద్దరు అమ్మాయిలు. చేనేత పని చేస్తూ బతికే పెంటయ్య.. బతుకుదెరువు కోసమని మహారాష్ట్రలోని భివాండికి వెళ్లాడు.అక్కడికి వెళ్లి ఎనిమిది ఏళ్లు గడిచింది కానీ.. పెంటయ్య మాత్రం తన భార్యాపిల్లల బాగోగులు పట్టించుకోలేదు. ఒక్క రూపాయి కూడా ఇంటికి పంపించలేదు. తన భార్యే కూలీనాలీ చేసి..(మిగతా 2లో)

### పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి

## చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధరణి పెండింగ్ దరఖాస్తులు, జాతీయ రహదారుల భూ సేకరణ చెల్లింపుల పై అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ధరణి వెబ్ సైట్‌లో నూతనంగా పెండింగ్ మ్యూటేషన్, పెండింగ్ సక్సెషన్ మొదలగు మాడ్యుల్స్ ను ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నుంచి అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులకు బదలాయించడం జరిగిందని,వీటిని వేగవంతంగా క్లియర్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ఆర్బిట్రేషన్ సంబంధిత రైతులకు వేగవంతంగా చెల్లింపులు చేయాలని, జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు నేషనల్ హైవే అథారిటీకి పూర్తి సహకారం (మిగతా 2లో)



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ఆదేశాలు

-అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, పరిష్కారానికి ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 56, జిల్లా సంక్షేమ అధికారికి 8, విద్యాశాఖకు 7, ఎస్డీసీకి 6, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కు 5, వ్యవసాయ శాఖ, సెస్ కు 4 చొప్పున, ఉపాధి (మిగతా 2లో)

## గ్రీవెన్స్ డే తో బాధితులకు సత్వర న్యాయం

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంతో బాధితులకు సత్వర న్యాయం అందిస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జిల్లా పోలీస్ (మిగతా 2లో)



# హైకోర్టు తీర్పు రమేష్ బాబుకు చెంపపెట్టు లాంటిది

(మొదటి పేజి తరువాయి)

ఆయన పౌరసత్వం రద్దు చేశారని త్రిమేన్ కమిటీ కూడా అతను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పౌరసత్వం పొందాడని, 3 సార్లు కేంద్ర హెూంశాఖ భారత దేశ పౌరుషత్వాన్ని రద్దు చేసిన కేవలం తన ఎమ్మెల్యే పదవిని కాపాడుకోవడానికి నేను భారతీయుండని చెప్పారని ఆరోపించారు.. అతను కేవలం ఎమ్మెల్యే పదవిని హెూదాకు చిహ్నంగా వాడుకున్నాడు తప్ప ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని కాదు అని అన్నారు. వేములవాడ వెనుకబాటు తనానికి రమేష్ బాబు కారణమని అన్నారు.. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో భారతదేశ న్యాయస్థానాన్ని కేంద్ర హెూం శాఖను ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మా ప్రాంత ప్రజలను మోసం చేశారని అన్నారు.. అతను త్రీ మెన్ కమిటీ వేయమంటే వేసి దాని ద్వారా సుదీర్ఘ విచారణ జరిపి ఎస్కే టా%శీ%డాన్ అనే రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన త్రీ మెన్ కమిటీ వేస్తే త్రీ మెన్ కమిటీ కూడా సుదీర్ఘ విచారణ అనంతరం ఇతను తప్పుడు ధృవీకరణ పత్రలతో పౌరసత్వం పొందారని మీరు విచారణ జరపచ్చని తీర్పునిచ్చింది అని గుర్తు చేశారు. కేంద్ర హెూంశాఖ ఆగస్టు 31 2016న రమేష్ చెన్నమనేని భారతీయ పౌరుడు కాదని తీర్పునిస్తూ పౌరసత్వాన్ని రద్దు చేసిందని అన్నారు..మళ్ళీ అతను రివిజన్ పిడిషన్ తీసుకుంటే అదే సంవత్సరం డిసెంబర్ లో పౌరసత్వాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు..మళ్ళీ హైకోర్టు లో నాకు స్టే కావాలి పిర్యాదు చేయగా ,హైకోర్టు స్టే ఇస్తూ మళ్ళీ విచారణ జరపాలని చెప్పారని అన్నారు..రమేష్ బాబు 10.3 అనే సెక్షన్ ను అడ్డుపెట్టుకొని నేను ఇక్కడ ఉంటే తప్పేంటి అని ఒక వింత వాదనతో కేంద్ర హెూం శాఖ సుదీర్ఘ వాదనలు విన్న తర్వాత మళ్లీ 2017లో రమేష్ చిన్నమనేని పౌరసత్వాన్ని రద్దు చేస్తూ 13 పేజీల తీర్పు ఇచ్చిందని అన్నారు.. కానీ తీర్పును అగౌరవపరుస్తూ నేను ఇప్పటికే తెలంగాణ హైకోర్టును తప్పు దోవ పట్టించే విధంగా నేను ఇప్పటికే జర్మనీ పౌరసత్వం వదులుకున్న ఇప్పుడు మీరు భారతదేశ పౌరసత్వం తీసివేస్తే ఎక్కడ ఎలా బతకాలని ఒకే ఒక కారణాన్ని చూపుతూ స్టే కావాలని అడగగా కోర్టు ఆరోజు స్టే ఇచ్చింది... మళ్లీ కేంద్ర హెూమ్ శాఖ విచారణలో రమేష్ చెన్నమనేని జర్మనీ పాస్పోర్ట్ పై ట్రావెల్ చేస్తున్నాడని 2020 వ సంవత్సరంలో ఒక్క సీల్డ్ కవర్లో తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. రమేష్ చెన్నమనేని 45 సార్లు నేను భారతీయుడు అని చెప్తూనే జర్మనీ పాస్పోర్ట్ పై ప్రయాణం చేశారని తెలిపారు..2009 లో నేను భారతీయుడు అని చెప్పి గెలిచి కానీ అప్పటికే అతను ఓసిఐ కార్డు కలిగి ఉన్నాడని ఎవరైతే ఓసిఐ కార్డు కలిగి ఉంటారో వారు కనీసం ఓటు వేయడానికి కూడా అనర్హులని తెలిపారు..అతను 18 సెప్టెంబర్ 2009 నా భారతదేశ పౌరసత్వం పొంది 2019 లో ఓ సి ఐ కార్డు పొడగించమని జర్మనీ అధికారులకు దరఖాస్తు పెట్టిన సమయంలో అతను ఒక రిటైర్డ్ ప్రొఫెసర్ అని చెబుతూ భారతదేశంలోనేమో ఎమ్మెల్యేలను చెబుతూ ప్రస్తుతం ఏ దేశమంటే జర్మనీ అని పూర్వపు దేశం భారతదేశం అని పత్రాలను సమర్పించరి తెలిపారు.. అతను సమర్పించిన పత్రాలలో జర్మనీ పాస్పోర్ట్ నెంబర్ తో పత్రాలు సమర్పించరని పేర్కొన్నారు.. పౌరసత్వం పొందే సమయంలో దొంగ పౌరసత్వం పొంది దాన్ని కాపాడుకోవడానికి కోర్టులను కూడా తప్పుదోవ పట్టించాడని పేర్కొన్నారు.. నాలుగుసార్లు నాపై ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి నన్ను అనేకసార్లు అవహేళనకు అవమానాలకు, ఇబ్బందులకు గురిచేశారని ఇప్పుడు కోర్టు ఇచ్చిన తీర్పుతో ఏం సమాధానం చెప్తావు అని ప్రశ్నించారు.. ఆయన అనుచరులు మచ్చలేని కుటుంబమని మచ్చలేని నాయకుడని ప్రగల్బాలు పలికి ఇప్పుడు ఏం చేస్తారని అన్నారు.... నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆయనకు చెంపపెట్టు లాంటిది అని అన్నారు. నాకు సహకరించిన ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ఆనాటి మంత్రివర్యులు జీవన్ రెడ్డి రత్నాకర్ రావు, పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు లకు ధన్యవాదాలు తెలిపారు.. 15 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో నాకు అండగా నిలిచిన శ్రేయోభిలాషులకు ప్రాంత ప్రజలకు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. నా పోరాటంలో హైకోర్టు తీర్పులూ, వాదనలను ప్రజలకు తెలియజేసేలా చేసిన ప్రింట్%డ%ఎలక్ట్రిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పుట్టిన ప్రతి ఆడపిల్ల పేరు మీద రూ.10 వేలు డిపాజిట్.. పథకం కాదు బాధ్యత..

(మొదటి పేజి తరువాయి)

పిల్లల్నిం పెంచింది. వయసొచ్చిన పెద్ద కూతురికి పెళ్లి చేయాలని కబురు పంపినా పెంటయ్య దగ్గరి నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇంటిపెద్ద ఇలా ముఖం చాటేయటంతో.. ఆ తల్లికి ఏం చేయాలో తోచలేదు. బంధువులెవ్వరూ ముందుకు రాలేదు. అమ్మాయికి పెళ్లి చేయలేనేమోనని దిగులు చెందింది. కానీ.. ఆ సమయంలో ఊరంతా ఒక్కటైంది. ఆ కుటుంబానికి బలమై.. బలగంగా నిలబడింది. తలా కొంత డబ్బు జమ చేసి.. ఆ కూతురికి పెళ్లి చేసి.. అత్తారింటికి సాగనంపారు. ఆ సంఘటన.. ఊరి ప్రజల్లో ఒక చైతన్యం తీసుకొచ్చింది. ఇలాంటి కష్టం ఊర్లో ఏ అమ్మాయికి రావొద్దని నిర్ణయించుకున్నారు. ఏ ఆడబిడ్డనూ తల్లిదండ్రులు భారంగా భావించకుండా చేయాలని నిశ్చయించుకున్నారు.ఇందుకోసం.. గ్రామానికి చెందిన ఎన్నారై రేండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో.. గ్రామస్థులంతా కలిపి మా ఊరి మహాలక్ష్మి పేరుతో ఓ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ పౌండేషన్ ఆధ్వర్యంలో.. ఊరిలో పుట్టిన ప్రతి అమ్మాయి పేరు మీద రూ.5 వేలు ఫిక్స్డ డిపాజిట్ చేస్తున్నారు. మొదట్లో నిధులు రాబట్టడం కొంత కష్టమైనప్పటికీ.. సంస్థ ఉద్దేశాన్ని అర్థం చేసుకుని మెల్లిగా ప్రోత్సాహం పెరిగింది.2017లో గ్రామంలో 10 మంది అడబిడ్డలు పుట్టగా.. గ్రామస్థులు, ఎన్నారైల సహకారంతో గ్రామం తరుపున ఒక్కో అమ్మాయి పేరు మీద రూ.5 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ప్రతి ఏడాది గ్రామంలో జన్మించిన ఆడబిడ్డలకు “మా ఊరి మాహలక్ష్మి” పౌండేషన్ ఆధ్వర్యంలో.. గ్రామస్థులందరి సమక్షంలో పండుగ వాతావరణంలో పోస్టాఫీసులో జమచేసిన ఫిక్స్డ్ బాండ్లను ప్రజాప్రతినిధులను పిలిచి తల్లిదండ్రులకి అందిస్తున్నారు.ఇప్పటికీ ఈ ఫౌండేషన్ పెట్టిన 7 సంవత్సరాలు గడుస్తుండగా.. దాదాపు 60 మంది చిన్నారుల పేర్ల మీద ఫిక్స్డ్ డిపాజిట్లు చేశారు. మరో 15 మంది అమ్మాయిలకు అండగా నిలిచారు. కేవలం ఫౌండేషన్ మాత్రమే ఫిక్స్డ్ డిపాజిట్ చేయడమే కాకుండా.. ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలు పొదుపు చేసుకునేలా దగ్గర ఉండి అవగాహన కల్పిస్తున్నారు. గ్రామస్థులంతా కలిసి అమ్మాయి పేరు మీద రూ.5,000 పిక్స్డ్ డిపాజిట్ చేస్తుండగా.. తల్లిదండ్రులు కూడా మరో రూ. 5,000 కలిపి మొత్తంగా ఆ చిన్నారి పేరు మీద రూ.10 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తున్నారు. ఆ అమ్మాయి పెండ్లీడు వచ్చే సమయానికి దాదాపుగా.. ఒక లక్ష ముప్పై వేల వరకు జమవగా.. అది వివాహ ఖర్చులకు ఉపయోగపడనున్నాయి. దీంతో.. గ్రామంలో పుట్టిన ఆడబిడ్డకి కన్న ఊరే.. ఓ మేనమామలాగా అర్థిక సహాయం అందిస్తుందని చెప్పుకుంటున్నారు.గ్రామంలో పుట్టిన అడబిడ్డలకు అండగా నిలవడమే కాకుండా.. ఏదైనా కుటుంబ పెద్ద గల్ఫ్లో మరణిస్తే.. ఆ కుటుంబానికి.. గ్రామమే అండగా నిలుస్తోంది. “మా ఊరి మాహాలక్ష్మి” పౌండేషన్ ద్వారా ఆడబిడ్డల పేరు మీద రూ.10 వేలు ఫిక్స్డ్ డిపాజిట్లు చేస్తుండగా.. ఇప్పటి వరకు 15 మందికి బాసటగా నిలిచారు. సొంత కుటుంబ సభ్యులు, బంధువులే ఆదుకోని ఈ రోజుల్లో కొండయ్యపల్లి గ్రామం అడబిడ్డలకు, వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ రాష్ట్రమే కాదు దేశానికి కూడా అదర్శంగా నిలుస్తోంది.

# గ్రీవెన్స్ డే తో బాధితులకు సత్వర న్యాయం

(మొదటి పేజి తరువాయి)

కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ బాధితుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి బాధితుల సమస్యలు సత్వరం పరిష్కరించాలని ఆయా పోలీస్ స్టేషన్లో అధికారులను ఆదేశించారు.భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ఆదేశాలు

(మొదటి పేజి తరువాయి)

కల్పనశాఖకు 3, ఏరియా ఆసుపత్రి, నీటి పారుదల, ఎస్పీ ఆఫీస్, డీసీఎస్ఓ, ఎంపీడీవో కోనరావుపేట, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్ కు రెండు చొప్పున, డీఎంహెచ్ఓ, డీఎండబ్ల్యూఓ, చేనేత జౌళి శాఖ, సీఈఓ జడ్పీ, ఫిషరీస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్, మైన్స్, ఎంపీడీవో తంగళ్లపల్లి, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి. మొత్తం 115 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రమేష్ జర్మనీ పౌరుడే!

### -హైకోర్టు తీర్పు -నకిలీ పత్రాలతో తప్పుదోవ

### -చెన్నమనేనిపై కోర్టు ఆగ్రహం.

**సూర్య వేములవాడ**





భారతీయ రాష్ట్ర సమితి వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు జర్మనీ దేశ పౌరుడని స్పష్టం చేస్తూ.ఉన్నత న్యాయస్థానం సోమవారం సంచలన తీర్పును వెలువరించింది.రమేష్ బాబు జర్మనీ పౌరుడనీ,ఆయనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అర్హత లేదనీ ప్రస్తుత వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గత పదిహేనేళ్ళుగా సార్వోన్నత,ఉన్నత న్యాయస్థానాల్లో వ్యాజ్యాన్ని కొనసాగిస్తున్నారు.ఈ వాజ్యంలో కోర్టు తాజా తీర్పునిచ్చింది.రమేశ్ బాబు జర్మనీ పౌరుడనీ,తప్పుడు పత్రాలను సమర్పించి, కోర్టునే తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడనీ హైకోర్టు రమేష్ బాబుపై తీవ్ర ఆగ్రహాన్ని వెలిబుచ్చింది. రమేశ్ బాబుకు 30 లక్షల రూపాయల బారీ అపరాధ రుసుమును విధిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఇందులో ఆది శ్రీనివాస్ కు 25 లక్షలూ, లీగల్ సర్వీసెస్ అథారిటీకి 5లక్షల రూపాయలను నెల రోజుల వ్యవధిలో చెల్లించాలని కోర్టు రమేష్ బాబును ఆదేశించింది.కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామనీ, న్యాయం గెలిచిందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.జర్మనీ పౌరుడై ఉండీ, జర్మనీ పౌరసత్వం కలిగీ..ప్రజలను మాయా మాటలతో మోసగించిన మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు బేషరతుగా వేములవాడ నియోజకవర్గ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి విద్య వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూత శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి చైర్మన్ లకావత్ రాములునాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ డైరెక్టర్లు పెడతానపెల్లి చంద్రమౌళిముదిరాజ్ జోగులాకాంతయ్య భూక్య మదన్, నక్క శ్రీను,నందగిరి శ్రీనుముదిరాజ్ ,పని నర్సింగంముదిరాజ్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు హరిలాల్ కరీంనగర్ పార్లమెంట్ ఎస్టీ ఓఆర్డినేటర్ గజనన్ లాల్ నాయక్,బానోత్ రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశరాజు కుమార్ చారి, ప్యాట్ల మల్లయ్య, ఇస్తరి, దయ్యాల అంజి,గుగులోత్ లచ్చిరాం మాజీ ఎంపిటిసి, తుడుం జలంధర్,మండేపల్లి ~జాంముదిరాజ్, చింతలతనం శ్రీను, భోక్యా రవినాయక్,బొక్యా రామ్ రెడ్డి బుక్యా గౌతమి, బుక్యా ప్రకాష్ నాయక్, భూక్య సంతోష్ నాయక్,బుచ్చగారి రాకేష్ గౌడ్, గుగులోత్ లింగం,సుతరి దేవరాజ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మండేపల్లి రవిముదిరాజ్, ఆజిమిర బాబు, మాలోత్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 10 డిసెంబర్ 2024




# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య,ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట, పొత్తూరులోని తెలంగాణ తల్లి విగ్రహాలకు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,గాలిపల్లి, ఇల్లంతకుంట ప్యాక్స్ ల చైర్మన్ లు అన్నాడి అనంతరెడ్డి,రొండ్ల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డిలు కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి సోమవారం పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ సందర్భంగా పల్లే నర్సింహా రెడ్డి,సిద్ధం వేణులు మాట్లాడుతూ చరిత్ర గతిని మార్చింది కేసీఆర్ దీక్ష, అది తెలంగాణ రాష్ట్ర అవతరణకు నాంది పలికిన సఫలదీక్ష. ఆత్మగౌరవ జ్యోతి వెలిగిన రోజు,ఆత్మ విశ్వాసం ఆకాశాన్నంటిన రోజని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేస్తూ 2009, నవంబర్ 29న తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష యావత్ దేశాన్ని కుదిపేసిందన్నారు.పదకొండు రోజుల దీక్ష ప్రచండ శక్తిలా



మారి ఢిల్లీ పీఠాన్ని గడగడ వణికించింది. కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటించేలా చేసిందన్నారు. రాష్ట్ర అవతరణకు పునాది వేసిన డిసెంబర్ 9ని విజయ్ దివస్ గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. కేసీఆర్ మహోన్నత దీక్షా బలాన్ని, అమరుల త్యాగ ఫలాన్ని సగర్వంగా స్మరించుకోవడం,తెలంగాణ ఆడబిడ్డలు తొమ్మిది రోజుల పాటు పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగకు చిహ్నంగా తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ చిత్రాన్ని పెట్టడం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా రూపొందించిన బతుకమ్మ చిత్రాన్ని తొలగించడం తెలంగాణ ఆడబిడ్డలను అవమానించడమేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో ఆటలాడుకోవడం తెలంగాణ తల్లిని మార్చడం అవివేకమని అన్నారు. 2007లో తెలంగాణ ఉద్యమకారులు మేధావులు అందరూ కలిసి తెలంగాణ తల్లిని రూపొందించుకొని ఊరురా విగ్రహాలను ప్రతిష్ఠించి కొలుసుకుంటున్నటువంటి సందర్భంలో మళ్లీ విగ్రహాలను మార్చడం అనేది మూర్ఖత్వపు చర్య అని వెంటనే తెలంగాణ తల్లి మార్పును ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధం శ్రీనివాస్, పట్నం శ్రీనివాస్ కదులు శేఖర్, తూటి పరశురాం,బండారి మహేష్ పట్నం మహేందర్, గుంటి మధు,ర్యాగటి మహేష్,తోడేటి సతీష్, గుంటి బాలయ్య, పట్నం శ్రీనివాస్, పట్నం కరుణాకర్, దామెర కృష్ణ కాంత్, బండారి అమర్, కర్రవత్తుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స్యశాఖ అధికారిని కలిసిన సాన సత్యం

**సూర్య బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ గ్రామ మత్స్యశాఖ పారిశ్రామిక అధ్యక్షులు సాన సత్యం సోమవారం సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం సమస్యలు వివిధ అంశాలపై ఆమెకు వివరించారు. మత్స్యశాఖ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పథకాలు చేపడుతుందని మత్స్యశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ గ్రామ కార్యదర్శి రేగుల రమేష్ తదితరులు ఉన్నారు.

## గోవులను తరలిస్తున్న వాహనాలు సీజ్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తాడూరు ఎక్స్ రోడ్ వద్ద గోవులను అనుమానాస్పదంగా మూడు డీసీఎం వ్యాన్లలో వన్యప్రాణులకు ఇబ్బంది కలిగించేలా ఆవులను డీసీఎం వ్యాన్ లో వాటికి ఇబ్బంది కలిగించేలా ఒకటి పై ఒకటిని కుక్కు తూ వాటికి బాధ కలిగించేలా వాటిని సిద్ధిపేటకు తరలిస్తూ ఉండగా వచ్చిన నమ్మదగిన సమాచారంపై మూడు డీసీఎం వ్యాన్లు సీజ్ చేసి,డీసీఎం వ్యాను లో ఉన్న ఆవులను వేములవాడలోని తిప్పాపురం గోశాలకు తరలిం చామని అట్టి తరలించిన డీసీఎం వ్యాన్ల ముగ్గురు డ్రైవర్లపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సెస్ ప్రజావాణి

**- సెస్ డైరెక్టర్ సుధాకర్**

**సూర్య బోయినపల్లి**




సెస్ విద్యుత్ వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా వారి యొక్క ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు సెస్ బోయినపల్లి సెక్షన్ కార్యాలయం లో సోమవారం ఉదయం 10.30 గం నుండి 1.00 గం వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం చేపట్టామని బోయినపల్లి సెస్ ఏఈ ప్రశాంత్ తెలిపారు. సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ మాట్లాడుతూ మండల పరి ధిలోని అన్ని గ్రామాల సెస్ వినియోగదారులందరు సమస్యలు తెలుపుటకు ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండీ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మె బాట

**సూర్య,ఇల్లంతకుంట**



సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ రెగ్యూలరైజేషన్ & మినిమమ్ టైం స్కేల్ డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన నిరవధిక నేటి నుండీ సమ్మె బాట పట్టనున్నట్లు నోటిస్ ను ఎంఇ ఓ శ్రీనివాస్ గౌడ్‌కు సోమవారం అందజేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరగబోయే సమ్మెకు ఇల్లంతకుంట సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్‌కు సమ్మె బాట నోటీస్అందజేసినట్లు,సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి, సమగ్ర శిక్ష ఉద్యోగులున్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ, ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల భూపతి, కటకం రాజశేఖర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్, సుద్దాల శ్రీనివాస్,రెడ్డి పరశురాములు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య బోయినపల్లి**



కాంగ్రెస్ ఆధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల ఎన్నికైన యువజన నాయకులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సేస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్,వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాయకులు సంభ లక్ష్మి రాజం,ఏనుగుల కనకయ్య, ఉయ్యాల శ్రీనివాస్, మహమ్మద్ హుస్సేన్, ఏనుగుల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలపై అర్జి పెట్టుకోవాలి

**- సెస్ ఏఈ పృథ్వి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

విద్యుత్ సమస్యల పరిష్కారానికే వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు సెస్ ఏఈ పృథ్వి తెలిపారు. సోమవారం నిజామాబాద్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక -2 చైర్పర్సన్ నారాయణ ఆదేశానుసారం ఒ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పలు మండలాల్లో జరిగే పరిష్కార వేదిక వివరాలను అందించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంభీరావుపేట సబ్ డివిజనల్ పరిధిలోని గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన సహకార విద్యుత్ వినియోగదారులు ఇట్టి వేదికలో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

## టాలెంట్ టెస్ట్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం 10వ తరగతి విద్యార్థులలో ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విషయ అవగాహన, నైపుణ్యం విషయాల్లో విద్యార్థులను పరీక్షించిన అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన గర్జనపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి మాట్ల గణేష్, కేజీబీపీ విద్యార్థిని భవిత జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు జీవ శాస్త్ర ఫోరం మండల కన్వీనర్ కులేరి ప్రేమ్ సాగర్ తెలిపారు.అనంతరం మండల స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు కవిత, కనక లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి సమ్మె నోటీసు

**సూర్య వేములవాడ**



మండల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు వేములవాడ అర్బన్ మండల విద్యాధికారి బన్నాజీకి సోమవారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్స రాల నుండి చాలీచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగు లందరికీ గత కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేటి నుండి సమ్మెలో పాల్గొంటున్నామని, విధులకు హాజరుకామని నోటీసులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా నాయకులు ఎనగందుల నగేష్, ఆకుల శ్రీనివాస్, రాజు, సవిత, జయ, చైతన్య, సంతోషి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన ఎంఈఓ

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని అర్బన్ ఎంఈఓ బన్నాజీ పరిశీలించి, స్వయంగా తిని రుచి చూశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో భోజనం వికటించిన సందర్భాలను దృష్టిలో ఉంచుకొని, తనిఖీలు చేయడం జరిగిందని, పిల్లలకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన తయారీదారులకు తెలపడం జరిగిందని అన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, సీఆర్పీలు ఆకుల శ్రీనివాస్, నగేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి పూస్తె మట్టెలు,చీరెలు వితరణ

**సూర్య ముస్తాబాద్**

చిప్పలపెల్లి గ్రామములో ఇద్దరు నిరుపేద యువతుల వివాహానికి గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వేంకటేశ్వర రావు ల సహకారముతో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మేట రాజమల్లు ఆధ్వర్యములో పూస్తె మట్టెలు చీరలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో తడేపూ ఏళ్ళము,జంగా ప్రభాకర్ రెడ్డి, పోతరం సతీష్, కొమ్మేట శ్రీనివాస్, సుద్దాల హనుమయ్య, జంగా బాల్ రెడ్డి, జేల్ల బాలరాజు, విద్యాసాగర్ రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 10 డిసెంబర్ 2024 4


# జిల్లాలో శానిటేషన్ నిర్వహణ పై నిరంతర పర్యవేక్షణ

**- అదనపు కలెక్టర్ బి ఎస్. లత**

**- జిల్లాలోని 380 గ్రామాల ట్రాక్టర్లకు జిపిఎస్ సిస్టం అనుసంధానం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో శానిటేషన్ ప్రక్రియను నిరంతరం నిర్వహించేలా దానిని పర్యవేక్షించేందుకు గ్రామపంచాయతీలలోని ట్రాక్టర్లకు జిపిఎస్ సిస్టం అనుసంధానిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జగిత్యాల జిల్లాలోని 380 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రతి




ఒక్క ట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిపిఎస్ ట్రాకింగ్ ప్రారంభించడం జరిగింది. అదనపు కలెక్టర్లు, బి ఎస్ లత, రెవెన్యూ గౌతమ్ రెడ్డి లోకల్ బాడీ కలిసి జిపిఎస్ ట్రాకింగ్ సాఫ్ట్వేర్ ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జీవాకర్, డి ఆర్ డి ఓ రఘువరన్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా అయ్యప్ప మహా పడిపూజ

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని భీమునిదుబ్బలో గడెల రాజు స్వామి18 వ దీక్ష సందర్భంగా మహా పడిపూజను అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా పుణ్యాహవాచనం, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, గౌరీ, నవగ్రహ, శివలింగానికి అభిషేకం, అయ్యప్ప, అనంతరం18 మెట్ల పూజను శాస్త్రోక్తంగా నిర్వహించి కర్పూరం వెలిగించారు. ఈ పడిపూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు పాల్గొని భక్తి గీతాలను అలరించారు.



స్వాములు చేసే భజనలు, భక్తి గీతాలు వచ్చిన భక్తులను అలరించాయి. కంఠేశ్వర సేవా సమితి గురు స్వామి సాయిరాం గోపాల్ ఆధ్వర్యంలో స్వాములు పేట తుళ్లి ఆడారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ పక్షాన అధ్యక్షులు అంబటి శ్రీను స్వామి గడెల రాజు స్వామిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు మరిపెల్లి రవి గౌడ్, గడ్డం మధు, మరిపెల్లి శంకర్ గౌడ్, వెంకటేశ్వర్ రావు, జితేందర్, శ్రీనివాస్ గౌడ్ అయ్యప్ప దీక్షా పరులు, భక్తులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో నల్ల బ్యాడ్జిలతో నిరసన

**సూర్య కొడిమ్యాల**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో సోమవారం బిజెపి,బీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని చేరుకునే క్రమంలో అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహిస్తున్నారని పోలీసులు వీరిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా స్వల్ప తోపులాట జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో రెండు లక్షల వరకు రుణాలు తీసుకోవాలని అధికారంలోకి రాగానే 9 వ తారీఖు నాడు మాఫీ చేస్తానని ప్రగల్బాలు పలికారని తెలిపారు. రుణం తక్కువ ఉన్న రైతులు బ్యాంకుకు వెళ్లి 2 లక్షలు తెచ్చుకోవాలని అధికారంలోకి రాగానే మాఫీ చేస్తానని చెప్పి నేటికీ ఏడాది పూర్తయిన రుణమాఫీ అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు 2500 ఆర్థిక సాయం, వృద్ధులకు 4000 పించను, ఆరు గ్యారంటీలు, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 15000 ఆర్థిక సాయం, లాంటి హామీలను మరిచి ప్రజాపాలన ఉత్సవాలు చేసుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్కు వినతిపత్రం ఇవ్వడానికి బయలు దేరగా పోలీసులు అడ్డుకొని వీరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాచకొండ చంద్రమోహన్, ఏలేటి నరసింహారెడ్డి, సురభి సాగర్ రావు, బండ నరసింహారెడ్డి, చాంద్ పాషా, పర్లపల్లి ప్రభుదాస్ పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన ఆరాట్టు ఉత్సవం

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల**

**సూర్య మెట్పల్లి**

పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం అంబరాన్నింటింది. పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమ చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఉన్న జంబి ఆంజనేయస్వామి దేవాలయంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించి చెన్న కేశవ స్వామి దేవాలయం వద్దకు భజన కార్యక్రమాలతో తరలించారు. మంగళవాయిద్యాలు ఊరే గింపు జరిపారు. స్థానిక చెన్న కేశవ స్వామి ఆలయం వరకు శోభా యాత్ర జరిపారు. అక్కడ కోనేరులో స్వామి వారికి జలాభిషేకంతో పాటు పంచామృత అభిషేకాలను నిర్వహించారు.



వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య చెన్న కేశవ స్వామి దేవా లయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలకు అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి అయ్యప్ప దేవాల యం వరకు రథ యాత్ర నిర్వహిం చారు. అయ్య ప్ప దీక్షాపరులు, భక్తులు, కళా కారులు నృత్యాలు చేస్తూ, స్వామి వారి రథోత్సవా నికి మహిళలు ఇంటి ముందు కళ్ళాపి చల్లి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ



గురుస్వామి మంత్రి అంజయ్య, పుజగిరి శ్రీనివాస్, మొరపు తేజ, మద్రి నర్సయ్య,అయ్యప్ప దీక్ష పరులు పాల్గొన్నారు.

# భేటీ బచావో భేటీ పడావో పై అవగాహన

**సూర్య జగిత్యాల**



మహిళ సాధికారత ఆధ్వ ర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగం గా, జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట గ్రామం మహిళ సంఘం సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి, మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవి వాహాల నిషేధ చట్టం మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరి గింది. హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది. 100, 112, 181, 14567,1098 సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్, సీనియర్ సిటీజన్స్ గురించి తెలియజేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో చంద్రకళధనలక్ష్మి, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానించిన మాజీ ఎంపిపి

**సూర్య-కథలాపూర్**



మండల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన ఇప్పపల్లి గ్రామానికీ చెందిన మండలోజి నరేష్‌ను మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎంపిపి నాంపల్లి లింబాద్రి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా మిత్రుడు నరేష్ ఎ ఎం సి డైరెక్టర్గా ఎన్నిక కావడం మాకు ఆనందంగా ఉందని, ప్రజలకు, రైతులకు తన పదవి ద్వారా సేవ చేస్తూ మరెన్నో ఉన్నత పదవులను పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా యాగాండ్ల రవీందర్, పోతుగంటి మహేష్, గట్ల మహేష్ తదితరులు ఉన్నారు.

# ఎల్ ఎల్ ఎంలో కళాశాలలోనే మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన జిల్లా వాసి

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన అక్కినపెల్లి రాజేష్ ఎల్ ఎల్ ఎంలో హైదరాబాద్‌లోని అంబేద్కర్‌లా కళాశాలలో ఎల్ ఎల్ ఎం పట్టా పొంది కాలేజీ టాపర్‌గా నిలిచారు. జగిత్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బీకాం, హైదరాబాద్ మల్లారెడ్డి కాలేజీలో యంబిఏ పూర్తి చేసి హైదరాబాద్‌లో అంబేద్కర్ లా కాలేజీలో న్యాయ విద్య (ఎల్ ఎల్ బి) పూర్తి చేసి న్యాయ విద్యలో అదే కాలేజీలో ఎల్. ఎల్ ఎమ్ లో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించగా సోమవారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ డీన్ విజయ లక్ష్మి చేతుల మీదుగా ఎల్. ఎల్. యం పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా కాలేజి యజ మాన్యం చెన్నూర్ యం ఎల్ ఎ వివేక్ వెంట స్వామి, బెల్లంపెల్లి యం ఎల్ ఏ గడ్డం వినోద్, కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ సృజనలు రాజేష్‌ను అభినందించారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె నోటీస్

**సూర్య పెగడపల్లి**



విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలంటూ మంగళవారం పెగడపల్లి మండల విద్యాధికారి సులోచన, పి ఆర్ టి యు ఎస్ టీఎస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర సమగ్ర శిక్ష యూనియన్ పిలుపుమేరకు నిరవధిక సమ్మెలో భాగస్వామ్యులమవుతామని, న్యాయమైన డిమాండ్లు, రెగ్యులరైజేషన్ చేయాలని, తక్షణమే పే స్కేల్ అమలు, ఆరోగ్య భీమా కల్పించాలని రిటైర్ బెనిఫిట్స్ కింద 15లక్షలు ఇవ్వాలని మండల సమగ్ర శిక్ష సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలుగు మునీందర్, సమగ్ర శిక్ష అధ్యక్షుడు రాజమల్లు, ప్రసాద్, సభ్యులు ప్రదీప్, చంద్రమౌళి, మల్లేశం, సంతోష తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సమ్మె బాట

## - రిలే నిరాహార దీక్షలు చేసిన గుర్తింపు రాలే
## - నిరసనలు చేయనున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

**సూర్య-పెద్దపల్లి రూరల్02:**

సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని మూడు రోజులు గా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో నీటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెబాట పట్టనున్నారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు శుక్రవారం డీఈఓ కు, ఎంఈఓ, సబ్ ఇన్స్పెక్టర్ లకు సమ్మెకు సహకరించాలని ఉద్యోగులు సోమవారం వినతి పత్రం అందజేశారు.

**- బోధన పై ప్రభావం**

జిల్లాస్థాయిలో ఏపీవోలు మండల స్థాయిలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, పాఠశాల స్థాయిలో పాఠశాల స్థాయిలో ఆర్ట్ టీచర్లు, పీఈటి ,వర్క్ ఎడ్యుకేషన్, కేజీబీవీ /యు ఆర్ ఎస్ లో ప్రత్యేక అధికారులు , పీజీ సి ఆర్ టి, సిఆర్టి లు , పిఈటిలు, ఏఎన్ఎంలు అకౌంటెంట్లు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు, కుక్స్ వాచ్మెన్లు, స్వీపర్లు, స్కావెంజర్స్ మొత్తం 428 మంది ఉన్నారు. వీరందరూ సమ్మెలో పాల్గొనటం వలన బోధనపై ప్రభావం చూపనుంది.



**- ప్రధాన డిమాండ్లు ఇవే**

- టైం స్కేల్ కల్పిస్తూ టర్మినేషన్ విధానాన్ని ఎత్తివేయాలని, రెగ్యులరైజ్ అయ్యేంతవరకు ఆటో రెన్యువల్ చేయాలి.
- పిటిఐలను అందరితోపాటు రి ఎంగేజ్ చేయాలి.
- ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు
- ఎస్ఎస్సి ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి
- ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియమాకాలలో వెయిటేజ్ కల్పించాలి
- పి టి ఐ లకు 12 నెలల తో కూడిన వేతనం అందించి ఆటో రెన్యువల్ చేయాలి.

**- సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి**

**- తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు కుంబాల సుధాకర్**

విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి గతంలో పీసీసీ అధ్యక్షులుగా కొనసాగిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిజం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే అంతవరకు సమ్మెను కొనసాగిస్తాం.

**- చాలీచాలని వేతనాలు**

**- కె. మమత సి అర్ పి రామగిరి మండల ఇన్చార్జి**

గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల విద్యాభివృద్ధి కోసం నైపుణ్యాలు అందిస్తున్నాం కానీ చాలి చాలని వేతనలతో ఇబ్బందులకు గురవుతున్నాం. ఉద్యోగ భద్రత కల్పించాలి.

**- సీఎం చొరవ చూపాలి**

**- తిప్పని తిరుపతి (సమగ్ర శిక్ష జె ఏ సి జిల్లా అధ్యక్షుడు)**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి చొరవచూపి పరిష్కరించాలి. గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి పునరాలోచన చేయాలి.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన బొంత పూజిత సింగరేణి ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ క్రింద తమ గ్రామాన్ని తీసుకుందని, తాను తమ అమ్మమ్మ గారి ఊరు తుర్కల మద్దికుంటకు వచ్చి గత ఆరు సంవత్సరాలు గడిపామని, తనపై చదువుల కోసం తనకు ఆదాయ కుల ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని అన్నారు.సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూరు గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో కార్యాలయం నందు గల దుకాణ సముదాయం నందు ఒకట వ రూమ్ జీవనోపాధి కోసం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సుల్తానాబాద్ ఎంపిడిఓకు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అంతర్గాం మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన పి. రాజేశం తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, కలెక్టరేట్ హెచ్ విభాగం సూపరింటెండెంట్ జగదీశ్వర్ రావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యా రత్న అవార్డుకు ఎంపికైన కళాధర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీకి చెందిన తెలంగాణ విద్యావేత్త తెలంగాణ ఉద్యమ నేత రామగిరి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కధారి కళాధర్ రెడ్డి విద్యా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్ నాచారంలోని బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ కార్యాలయంలో కార్యాలయంలో విద్యా రత్న నేషనల్ అవార్డుకు సెలక్షన్ కమిటీ ఎంపిక పత్రాన్ని అందించారు. ఈ నెల 15 వ తేదీన ఈ అవార్డ్ను ఢిల్లీలో ఇవ్వడం జరుగుతుంది.సెలక్షన్ కమిటీ మెంబర్ పెల్లి జ్యోతి, నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ సెలక్షన్ కమిటీ పత్రాన్ని నాకు అందచేశారు.

## లెప్రసి పై ఇంటింట సర్వే

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలో లెప్రసి పై ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి లేప్రెసి గురించి వివరిస్తూ అనారోగ్యమునకు గురైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రముకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తూ పేర్లు నమోదు చేసుకుంటున్నా రు. సోమవారం జిల్లా లెప్రసీ అధికారి దేవ్ సింగ్ కాల్వ శ్రీరాంపూర్లో సర్వేను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ లెప్రసీ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ ఓ శ్రీనివాస్ వినీత్ ఏఎన్ఎం సరోజన ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యం లో సోమవారం పెద్దపల్లి పట్టణంలో సోని యా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షులు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు డబ్బేట చంద్రకళ, తాడూరి శ్రీమాన్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, రాష్ట్ర సెక్రటరీ బింగి రాజు, పెద్దపల్లి ఉపాధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, మూల మల్లేశం, చింతకుంట వెంకటరెడ్డి, చర్లపల్లి సురేష్, గోష్కల రమేష్, కళా విభాగం జిల్లా అధ్యక్షులు తూండ్ల రాజయ్య, దుబాసి శ్రీనివాస్, బందరు సంపత్, తూముల నంబారావు, శ్రీనివాస్, బూర్ల ధనంజయ్, కల్వల తిరుపతి, దామ సదయ్య, తిరుపతి, సదానందం, తిరుపతి, చంటి నర్సక్క, కర్నాటి సీతక్క, లలితా ఠాగూర్, జ్యోతి ఠాగూర్, బొరగాని విద్యాసాగర్, రూప ఠాగూర్, గుజ్జుల పద్మ, రౌతు సందీప్, సంజయ్, అజయ్ కుమార్, మల్లేశం, కల్వల రవీందర్, అడ్లూరి హరిత, కలవల శంకర్ పాల్గొన్నారు.

## పత్యేక రాష్ట్ర కలను సాకారం చేసింది సోనియాగాంధీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీది అని పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79 వ జన్మదిన సందర్భంగా స్థానిక జెండా కూడలి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, టిపిసిసి కార్యదర్శి భూషణ వేణి సురేష్ గౌడ్లు, పట్టణ కౌన్సిలర్లు భూత గడ్డ సంపత్, తూముల సుభాష్, తాడూరి పుష్పకళ శ్రీమాన్, పైడా పద్మా రవి, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలిపాక శోభ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల సంతోష్, తిరుమల రావు, కాజా హాకిం దేవరకొండ రాజు, మానుపాటి రవి, సర్వర్, పలువురు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులు అరెస్టు, విడుదల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లను కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాములో గ్రామాల సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల నిధుల కోసం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్టు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని, అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదన్నారు. వెంటనే మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాజీ మండల సర్పంచుల పురం అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి, సర్పంచులు దొమ్మటి శ్రీనివాస్,మర్రి సంగీత మహేందర్ తదితరులున్నారు.

## పెంచికల్ పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడికి షాకాజ్ నోటీసు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుగురాల శేఖర్కు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు సోమవారం షాకాజ్ నోటీసు ను కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి శేఖర్ పై ఎందుకు అకారణంగా చేయి చేసుకున్నావు అనే విషయంపై నోటీసు జారీ చేశారు.. ఈ విషయం కాంగ్రెస్ పెద్దల దృష్టికి వెళ్ళింది. ఎందుకు పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నుంచి తొలిగించవద్దో వివరణ ఇవ్వాలని షాకాజ్ నోటీసు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరణ 24 గంటల్లో ఇవ్వాలని లేని యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో వెల్లడించారు.

## సమస్యల సాధన కోసం ఎంఈఓకు వినతి పత్రం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 10 నుండి నిరవధిక సమ్మెకు ఎంఈఓ సిరిమల్ల మహేష్కు సమగ్ర శిక్ష శ్రీరాంపూర్ మండల ఉద్యోగులు సోమవారం వినతిపత్రం అందజేశారు. తమ సమస్యల సాధన కోసం నిరవధిక సమ్మె కొనసాగిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండలంలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పి టి ఐ K.స్వామి, దుర్గాప్రసాద్, B.దేవదాస్, సీసీఓ మండల అధ్యక్షులు S.రమేష్, ఎం ఐ సి కో ఆర్డినేటర్ J.రమేష్, కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి k.సంధ్యారాణి, సి ఆర్ పిలు K.చందర్, K.చంద్రకళ, K.కుమారస్వామిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జోన్ రీజనల్ మేనేజర్లతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్షా సమావేశము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్ కరీంనగర్ జోన్ పరధిలోని రీజనల్ మేనేజర్లు బి. రాజు – కరీంనగర్, సోలమన్ రాజు – ఆదిలాబాద్, సరిరాం – ఖమ్మం, విజయభాను – వరంగల్, జ్యోత్స్న – నిజామాబాద్, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), శ్రీ ఎస్. భూపతి రెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), కరీంనగర్ రీజియన్, సరస్వతి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), శ్రీ శంకర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్(మెకానికల్), నిజామాబాద్ రీజియన్, ప్రవీణ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), ఆదిలాబాద్, శ్రీ భానుకిరణ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), మాధవ రావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), వరంగల్ రీజియన్, భవాణీ ప్రసాద్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), ఖమ్మం రీజియన్ డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ స్వప్న కుమారి, వర్క్స్ మేనేజర్, జోనల్ వర్క్ షాప్ సుగుణాకర్లతో కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోనిసమావేశ మందిరములో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని అన్ని రీజియన్ల పనితీరును, ఆర్థిక స్థితిగతులను సమీక్షించారు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుట, తద్వారా ఆదాయాలను మెరుగుపరుచుకొనుట మరియు ప్రమాదాలు చోటుచేసుకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశములో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయ సూపర్వైజర్లు గోపాల్ రెడ్డి, బోయేజ్ కుమార్ వరంగల్ రీజనల్ మేనేజర్ కార్యాలయ సూపర్వైజర్ సరస్వతి పాల్గొన్నారు.

## నేత్రదాత సంస్మరణ సభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా ఎల్ఎండి కాలనీలో సోమవారం వెల్ది సుభద్రమ్మ సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గోదావరి ఖని 8వ కాలనీ, పట్టణ అధ్యక్షులు వెల్ది అనంత రాములు, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా లైన్స్ క్లబ్ ఆఫ్ రాజరాజేశ్వరి కోఆర్డినేటర్ రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, కరీంనగర్ జిల్లా సీనియర్ జర్నలిస్ట్ మన్నాన్ సంస్మరణ సభలో పాల్గొని నేత్ర అవయవదేహ దానాల విశిష్టత గురించి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు తెలియజేశారు. అలాగే పెద్ద మనసుతో ముందుకు వచ్చి నేత్రదానాన్ని చేసిన కుటుంబ సభ్యులు వెల్ది ఆంజనేయులు, నిర్మల అనంత రాములు, పద్మలత, రాజు శారద, సిరిపురం వీరయ్య, అనంతలక్ష్మి, నల్ల దామోదర్ వేదశ్రీలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అభినందన పత్రం అందించడం జరిగింది. అలాగే ఈ సంస్కరణ సభ స్ఫూర్తి తీసుకొని కరీంనగర్ నివాసి దూడం భద్రయ్య దేహదానానికి ముందుకు వచ్చారు. వారిని సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందనలు తెలియజేశారు. అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ముఖ్య సలహాదారు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెల్ది అనంత రాములు, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు కవిత తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి చక్కని స్పందన

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో సోమవారం జయన్న ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంనకు చక్కని స్పందన లభించిందని జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు ఆయన తెలిపారు. కాగా వీరిలో 53 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కాగా వారిని బస్సులో హైదరాబాద్ కు శస్త్ర చికిత్స నిమిత్తం తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత, సమ్మయ్య, శివ, ఇమ్మడి దయాకర్, వేల్పుల రత్నం తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విన్నర్ ఎడ్జ్ విద్యార్థులు

**సూర్య గంగాధర**



కుంగ్ ఫు కరాటే పోటీలలో గంగాధర మధుర నగర్ సాయి విన్నర్ ఎడ్జ్ విద్యార్థు లు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ టి.మల్లయ్య తెలిపారు.ఫోర్త్ స్టేట్ ఓపెన్ టూ అల్ స్టైల్ ఛాంపియన్షిప్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు కుతి శ్రీ, మను శ్రీ, సిరి చందన,హర్షవర్ధన్ బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. మను శ్రీ సాత్విక, సాయిరామ్ గౌడ్, వన్సిక, అద్నన్ వెండి పతకాలు సాధించినట్లు తెలిపారు. రాష్టస్థాయి లో పతకాలు సాధించినందుకు విద్యార్థులను అధ్యాపకబృందం అభినందిం చారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, దుబ్బాసి కుమార్,యాస్వాడ రాజ్ కుమార్, పొన్నం శ్రీనివాస్,భూస వీరేశం మహమ్మద్ ముజాహిద్ వికార్, అహ్మద్ ఖాన్, చింతల శ్రీనివాస్ రెడ్డి, ఇనగంటి స్వామి, రాపర్తి రాజు, గోనే రవి పొన్నం భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని పలువురు మాజీ సర్పంచులను సోమవారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్లో సోమవారం సర్పంచుల సమస్యలపై ధర్నా ఉన్న నేపథ్యంలో తాజా, మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకొని సొంత పూచికత్తుపై తర్వాత వదిలివేశారు. అనంతరం రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ తాజా, మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకోవడం దారుణమని అన్నారు. తమ పెండింగ్ బిల్లుల సాధన కోసం హైదరాబాద్లో శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్లడానికి సిద్ధమవుతున్న తమను తెల్లవారుజామునే తమ ఇంటి వద్దనే పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్బంధం పెరిగిపోయిందని అన్నారు.

## అవినీతి లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- కొత్తపెల్లి మాజీ ఉప సర్పంచ్ అను మల్ల చంద్రమౌళి పిలుపు**

**సూర్య కొత్తపల్లి**

అవినీతి లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు విషయాలని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రంగాల కార్యాలయలయాలలో కొంతమంది అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఇలా జరగకుండా ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపడుతున్న దానిని ఆపలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు ముందుండి అవినీతి లేకుండా చూడాలని తెలిపారు. విద్యార్థి దశ నుండి విద్యార్థులు, యువత అవినీతికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేయాలని కోరారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య గన్నేరువరం**



గుండ్లపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో మండల ఉపాధ్యక్షులు ఎర్రల రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి బొల్లి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త చాడ సతీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి శంకరయ్య, నాయకులు రాజేందర్ రెడ్డి, చింతల పరిసరాలు, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, వంగల సత్యనారాయణ రెడ్డి, కై రోజు సత్యనారాయణ కృష్ణమాచారి, కురుమేలి రమేష్, సంతు, శ్రీను, వంగల రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీ అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ 11 డివిజన్ బిజెపి నాయకుడు కోట శ్రావణ్ రెడ్డి జిపి యంగ్ స్టార్స్ క్రికెట్ క్రీడాకారులకు సోమవారం జెర్సీల తో పాటు రెండు బ్యాట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కోట శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ 11వ డివిజన్ లో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని వారికి తన వంతు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని రానున్న రోజుల్లో క్రీడాకారులకు మరిన్ని సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, మీడియా ఇంచార్జ్ బొంత కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు గాయత్రి, 11 డివిజన్ ఇంఛార్జ్ భాస్కర్, బూత్ అధ్యక్షులు కనకరాజు, భూమయ్య, విజయ్,మానకొండూరు మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్,జిల్లా నాయకులు బైరి శ్రీను, విజయ్, సత్యం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదినం తెలంగాణ ప్రజలకు ఒక పండుగ

**- యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బొడిగె చంద్రమౌళి**

**సూర్య, సైదాపూర్**



పెరుకపల్లిలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బొడిగె చంద్రమౌళి మాట్లాడుతూ. సోనియా గాంధీ జన్మదినం తెలంగాణ ప్రజలకు ఒక పండుగ అని అన్నారు. డిసెంబర్ 9, 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మొదలైంది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఉక్కు సంకల్పంతో సోనియమ్మ మన ఆకాంక్షలు నెరవేర్చారు. తెలంగాణ తల్లి ఎలా ఉంటుందో మనం చూడలేదు కానీ, తెలంగాణ తల్లి సోనియమ్మ రూపంలో ఉంటుందని ఆ తల్లి మనకు భరోసా ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశవేణి రవీందర్, పోతరాజు శ్రీనివాస్, కానుగంటి బిక్షపతి, ఈశ్వరయ్య, మండల జంపెయ్య, బత్తిని శ్రీనివాస్, లక్కర్స్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో సోమవారం ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం యువకుడు

**సూర్య-మానకొండూర్**

అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం చేసి ముస్లిం యువకులు మత సామరస్యాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మానకొండూర్ మండలంలోని మద్దికుంట గ్రామానికి ముస్తఫా,తాజుద్దీన్ అనే ఇద్దరు అన్నదమ్ములు అయ్యప్ప స్వాములకు సోమవారం అన్నదానం చేశారు. దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.వారు బ్రతికున్నంత కాలం ఈ కార్యక్రమాన్ని చేపడతానన్నారు.మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపారు. అంతకుముందు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులకు ఘన సన్మానం

**సూర్య, వీణవంక**



ఇటీవల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా శీలం సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా హరీష్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీణవంక బస్టాండ్ వద్ద శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా గెలుపుకు సహకరించిన నాయకులకు, కార్యకర్త లకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తమ వంతు పాత్ర ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, రఘుపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 60ఏండ్ల కలను సాకారం చేసిన దేవత సోనియా గాంధీ

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

## - ఘనంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

60 ఏళ్ల కల నెరవేర్చిన అభివృద్ధి ప్రదాత సోనియా గాంధీ అని, ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ చౌక్ లో భారీ కేక్ ను కోసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..సోనియా గాంధీ జన్మదినం తెలంగాణ ప్రజలకు ఒక పండుగ అని అన్నారు.




డిసెంబర్ 9, 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మొదలైంది.. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఉక్కు సంకల్పంతో సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు.తెలంగాణ ప్రజలు కృతజ్ఞత భావంతో ఉంటారని గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల తీర్పుతో నిరూపించారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలదని.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు తెలంగాణ కల సహకారం చేసిన సోనియా గాంధీ జన్మదినాన్ని ఒక పండగలా జరుపుకుంటున్నామ న్నారు. తెలంగాణ ప్రజల పాలిట ఆమె దేవత అని కొనియాడారు.ఆమె జన్మదినం సందర్భంగా నగరంలో చాలా ప్రాంతాలలో ఉత్సవాలు



ఘనంగా నిర్వహిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్,ఆకారపు భాస్కర్ రెడ్డి,కార్పొరేటర్లు బుచ్చి రెడ్డి,గంట కల్యాణి,ఆర్ష మల్లేశం, ఆకుల నర్సయ్య,నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెతుకు కాంతయ్య,షబానా మహమ్మద్, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి, ఊరడి లత,రజితా రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనాక్ అవార్డుకు ఎంపిక

**01 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు సాంకేతిక శాస్త్రం పట్ల అవగాహన ఉండాలని, వాటిలోని విషయాల పట్ల విశ్లేషించి పట్టు సాధించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక కొత్తపల్లిలో ని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థి రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఎంపికన సందర్భంగా నిర్వహించినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ శాస్త్రంలోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా సమగ్రంగా తెలియపరచాలని వారు తెలుపుతూ విద్యార్థులకు ప్రతి విషయం పట్ల అవగాహన ఉండడమే కాకుండా దానిలో ప్రత్యక్ష విధానం ద్వారా ఆసక్తి కల్పించి సృజనాత్మకతతో నూతన విధానాలను ఆవిష్కరణలకు నాంది పలకాలని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కొత్తపెల్లి శివారులోని ఒక ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ స్కీంలో పాఠశాలకు



చెందినటువంటి విద్యార్థి యం. జయంత్ క్షత్రజ్ఞ, 8వ తరగతి అత్యుత్తమ ప్రదర్శనతో రూపొందించినటువంటి నమూనా ఎంఇఏంవి కంట్రోల్ స్మార్ట్ వీల్చర్ ఎంపికవడమే కాకుండా త్వరలో నిర్వహింపబడేటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఈ నమూన చాలా సృజనాత్మకంగా పని చేస్తుందని, తక్కువ ఖర్చుతో తయారు చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి పుష్ప గుచ్చాని అందజేసి అభినందిస్తూ భవిష్యత్తులో నిర్వహించబోయే పోటీ లలో సైతం అసమాన ప్రతిప చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అభినందించారు.

## ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ చౌరస్తాలో సోమ వారం సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి




అందరికి అందించడం జరిగింది. ఈ జన్మదిన వేడుకలలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్,పార్టీ ఆఫీస్ ఇన్చార్జ్ గోపు మల్లారెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, నాయకులు శ్రీనివాసరావు, పోలు రాము, బండారి రమేష్,నగునూరి శ్రీనివాస్,మామిడి నరేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం,శ్రీకాంత్,సంఘం శ్రీనివాస్,లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి,ఎం ఎ సమద్, ఆశిక్ భాష, శ్రీనివాస్ యాదవ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీముల్లాహ్ షా దర్గాలో ప్రార్థనలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఏఐసీసీ చైర్ పర్సన్ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా నగరంలోని కరీముల్లాహ్ షా దర్గాలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ



చైర్మన్ మెహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో పూల చాదర్ సమర్పంచి ప్రయర్ (దుఆ) చేయడం జరిగింది. ఈ కారిక్రమంలో సుడా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె నరేందర్ రెడ్డి ,అసెంబ్లీ ఇంచార్జ్ పి శ్రీనివాస్, ఎక్స్ ఎమ్మెల్యే ఏ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె పద్మాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ చైర్మన్ అరుణ్ , ఎస్సెటి సేల్ చైర్మన్ శ్రవణ్, నవాబ్ అబ్దుల్ రహేమాన్ నేహాల్ అహ్మద్ లేయిాక్ ఖాద్రి ఏ భాస్కర్ రెడ్డి ఎండీ కాలీముద్దీన్ ఫెరోజ్ ఆమెర్ ఖాజా ఖాన్ ఇమ్రాన్ గణ పతి సయ్యద్ కరీం వెంకటరెడ్డి అజీమ్ శ్రీనివాస్ నుశ్రత్ ఇక్రమ్ సలీం అక్బర్ బ్యాబాని సిరాజ్ బారి ఆరిఫ్ పాషా షాహిన్ షా రాజ్ కుమార్ రాజి రెడ్డి మతీన్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని, కార?నగడ్డ లోని వికాలాం గులు, వయో వృద్ధుల ఆశ్రమంలో లి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించు కొని జిల్లా మహిళా



కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెన్నం రజితా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పండ్ల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పాల్గొని పండ్లను పంపిణి చేసినారు.ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**

4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యే క తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐ సీసీ మాజీ అధ్యక్షురాలు సోని యా గాంధీ జన్మది నం సంద ర్భంగా వీణవంక కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు కామిడీ శ్రీపతి రెడ్డి, మాదాసి సునీల్, రషీద్, మాజీ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, యాదగిరి, పైడి కుమార్, జైపాల్ రెడ్డి, ఉపేందర్, మల్లారెడ్డి, గట్టయ్య, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.




## చొప్పదండిలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

**సూర్య, చొప్పదండి**

ఏఐసీసీ అగ్రనేత,తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సోనియా గాంధీ కి ప్రధాన మంత్రి గా అవకాశం వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ కోసం పీఎం పదవి ని తృనప్రాయంగా తిరస్కరించిన గొప్ప నాయకురాలు అని కొనియాడారు.నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లాల అఖిల్ తో పాటు పలువురు నేతలను పార్టీ కార్యాయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,వైస్ చైర్మన్ రాజేందర్,పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ అధికార ప్రతినిధి పెరుమాళ్ళ గంగయ్య గౌడ్,మునిగాల సుధాకర్ గౌడ్, గుంటి స్వరూప కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య గంగాధర**

చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ ఎక్స్ రోడ్ నందు గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



పురుమళ్ళ మనోహర్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ తాజా సర్పంచుల ముందస్తు అరెస్టు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లొ మాజీ తాజా సర్పంచులు రావుల రమేష్,మేడి అంజయ్య,వడ్లూరు శంకర్,



మామిడి సతీష్ ను ముందస్తు అరెస్ట్ చేశారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2019 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు నేడు ఛలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపునిచ్చి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తున్నది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం %ూ% ను %ు+% గా మార్చుడానికి 2700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది కానీ కేవలం 1300 కోట్లు ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల ప్రధాన డిమాండ్ తెలిపారు.అరెస్టయిన వారిలో రావుల రమేష్ మేడి అంజయ్య, వడ్లూరి శంకర్,మామిడి సతీష్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువా...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. 208 మంది అర్జీదారులు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో



దరఖాస్తులు సమర్పించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి అర్జిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదిలీ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ పరిష్కారం కోసం బదిలీ చేసిన దరఖాస్తులను అధికారులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# 11 తులాల బంగారం...80 తులాల వెండి చోరీ

**-రూ.30 వేల నగదు చోరీ -వరుస చోరీలతో...ఆందోళనలో ప్రజలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇటీవల కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో ఇంట్లో ఎవరు లేని సమయంలో చోరీ జరిగి పక్షం రోజులు కాకముందే.. మళ్ళీ అదే..కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో గల బిల్లా రాజయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. నవంబర్ 27న హైదరాబాద్ లో ఉంటున్న కుమారుడు ఇంటికి వెళ్లారు. ఆదివారం రాత్రి 9:30 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఇంటి ముందు గేట్ తీసి



ఇంట్లోకి వెళ్ళగానే ఇంటి తలుపులకు గల తాళం.. పగల గొట్టబడి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బెడ్ రూమ్ తాళం పగులగొట్టి ఉండడంతో పాటు బీరువా పగలగొట్టి అందులోని బట్టలు బట్టలు బయట పడేసే ఉన్నాయి. బీరువాలో దాచుకున్న 11 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ.30 వేల నగదు దొంగిలించబడ్డాయని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గోదావరి ఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ లు పోలీస్ సిబ్బంది తో ఇంట్లో.. ఇంటి పరిసరాలను పరిశీలించారు.

# సింగరేణి కంపెనీ లెవల్ అథ్లెటిక్స్ పోటీలకు సిద్ధం

**-ఆర్జీ-3 స్టేడియం ముస్తాబు... -నేటి నుంచి ప్రారంభం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కంపెనీ లెవల్ అథ్లెటిక్స్ పోటీలు మంగళ, బుధవారాల్లో ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రానీ రుద్రమదేవి స్టేడియం లో నిర్వహించనున్నారు. కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్ పోటీలు ఇక్కడ జరగనున్నాయి. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెం, 4x400 మీటర్లు, 4x100 మీటర్లు(4 గురు) రిలే రన్నింగ్,జావలిన్ త్రో, షాట్ పుట్, డిస్క్ త్రో, హేమర్ త్రో, 3000 మీటర్ల సైకిలింగ్ (మెన్), స్విమ్మింగ్ లో బట్టర్ ఫ్లై స్విమ్మింగ్, ఫ్రీ స్టే



స్విమ్మింగ్, బ్యాక్ స్ట్రోక్ స్విమ్మింగ్, బ్రెస్ట్ స్ట్రోక్ స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్, ఆర్చరీ (విలువిద్య), పోల్ వాల్ట్ జంప్, హాయ్ జంప్ ట్రిపుల్ జంపు తదితర పోటీలు నిర్వహిస్తారు. కాగా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ.పి.ఎస్.& జీ.ఏ) ప్రెసిడెంట్,ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్,ఎస్ఓటు జీఎం గుంజపడుగు.రఘుపతి, చీఫ్ కోఆర్డినేటర్, ఆర్జీ-3 డివిజన్ అధికార ప్రతినిధి బి.సుదర్శనం, హానరబుల్ సెక్రటరీ, డీవైపీఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స. శ్రీనివాస్, కో ఆర్డినేటర్ కె.వి. నరసింహారెడ్డి లు ఈ పనులను పర్యవేక్షిస్తు న్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీల సంబంధించిన పనులను సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో శరవేగంగా పూర్తి అయ్యాయి.

# కాంగ్రెస్ పార్టీలో బగ్గుమన్న విభేదాలు

**- అసలు మండల అధ్యక్షులు ఎవరు...??**

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ప్రోటోకాల్ రచ్చ మొదలైంది. గతంలో కూడా పలుమార్లు ప్రోటో కాల్ పై వివాదాలు జరిగిన అధిష్టానం చూసి చూడనట్టుగా పోవడం కోస మెరుపు.... ఇకనైనా మండల అధ్యక్షుడు ఎవరు అనేది సందిగ్ధంలో చేరుకుంది. వీణవంక బస్టాండ్ వద్ద సోనియా గాంధీ పుట్టిన రోజు సీనియర్లు.... జూనియర్లు అంటూ వివాదం నెలకొంది. మండల సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్ మండల అధ్యక్షుడు అని పత్రికల్లో రాసుకోవడంతో వివాదం తెరకెక్కింది. పలుమార్లు మందలించినా కానీ నేనే సీనియర్



నాయకుడిని.... మండల అధ్యక్షున్ని అంటూ పోకడతో కొన్ని పత్రికల్లో రాసుకోవడం జరుగుతుంది. దీనిని కొందరు వ్యతిరేకిస్తూ అసలు అధ్యక్షులు అంటూ ఎవరూ లేరు.. మీరు ఎలా రాయించుకుంటారు.... అంటూ నిలదీశారు. ఇటీవల జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్లను ప్రకటించగా వారి పేర్లు కూడా ప్రోటోకాల్ ప్రకారం రాయడం లేదని ఆయనను నిలదీశారు. అయినా కానీ ఆయన తీరు మారలేదు. ఇప్పటికైనా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వీటిపై వివరణ ఇచ్చి అసలు మండల అధ్యక్షులు ఎవరు అనేది తెలపాలని వారు కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి దెబ్బతీసే అవకాశం ఉన్నందున తక్షణమే ఇంచార్జీ స్పందించి అసలు అధ్యక్షులు ఎవరో తెలపాలని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. గత బై ఎలక్షన్ నుండి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులు అంటూ ఎవరూ లేరని పలుమార్లు చెప్పిన కానీ ఎలా రాసుకుంటున్నావని జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ గా నియమితులైన మాదాసి సునీల్ కోరారు.

# బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధనపై స్పెషల్ ఫోకస్

**-కార్మికుల పని గంటలు, యంత్రాల పూర్తిస్థాయి వినియోగం పై ప్రత్యేక దృష్టి -సింగరేణి ఆర్జీ-1 ఎస్ఓటూ జీఎం గోపాల్ సింగ్**

**-భూగర్భ గనుల ద్వారా ఐదేళ్లలో రూ.13 వేల కోట్ల నష్టం -ఏజీఎం(ఐఈడి) ఆంజనేయులు**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ కు చెందిన బొగ్గు గనుల్లో ఉత్పత్తి, ఉత్పాదకతను మరింతగా పెంచేందుకు మల్టీ డిపార్ట్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం ఏరియా-1 ఎస్ఓటూ జీఎం గోపాల్ సింగ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఇక్కడి జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మల్టీ డిపార్ట్మెంట్ కమిటీలు ఏరియాలోని అన్ని బొగ్గు గనులను సందర్శించి కార్మికులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, ఉత్పత్తి, ఉత్పాదకత పూర్తిస్థాయిలో పెంచేందుకు తీసుకోవలసిన చర్యలను కార్మికులనే అడిగి తెలుసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ ఆర్థిక స్థితిగతులు, చేపడు తున్న సంక్షేమ కార్యక్రమాలు, ముందున్న సవాళ్లను ఏ విధంగా




అధిగమించాలి, పని గంటలను, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం, క్వాలిటీ ఉత్పత్తిని ఏ విధంగా సాధించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గుముఖం పట్టిందని, నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే ఉద్యోగులందరూ మరింతగా కష్టపడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఐఈడి ఏజీఎం ఆంజనేయులు మాట్లాడుతూ భూగర్భ గనుల ద్వారా సింగరేణి సంస్థకు వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుందని, గడిచిన ఐదేళ్లలో భూగర్భ గనుల ద్వారా వచ్చిన నష్టం రూ.13,093 కోట్లు అని చెప్పారు. భూగర్భ గనుల్లో ఒక టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ.8,820 వరకు ఖర్చు అవుతుందని అమ్మకం ద్వారా సంస్థకు కేవలం రూ.4,892 మాత్రమే వస్తుండగా నష్టం ఒక టన్నుకు రూ.3,928 వస్తుందని అన్నారు. భూగర్భ గనుల ద్వారా వస్తున్న నష్టాన్ని భర్తీ చేసేందుకు ఓపెన్ కాస్ట్ గనులు, డిపాజిట్ల ద్వారా వచ్చే వడ్డీ, ఎస్.టి.పి.పి లతో వచ్చే లాభాలతో పూడ్చి నికర లాభాలను సింగరేణి సంస్థ ఆర్జించడం జరుగుతుందని ఆంజనేయులు తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం, అధికారులు, భీష్మ, లక్ష్మీబాయి హనుమంతరావు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి వినతిలు, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం.

**- ప్రజావాణి ఫిర్యాదులు :25- జిల్లా అదనపు కలెక్టర్ బి, ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తీసుకువచ్చే వినతిలకు, సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ బి,ఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు మధు సూధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలి

**- జగిత్యాల డి.ఎస్.పి.రఘు చందర్**

**సూర్య,రాయికల్**

శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసులు పనిచేయాలని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అన్నారు.రాయికల్ పోలీస్ స్టేషన్ ను సోమవారం



ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో రికార్డుల నిర్వహణ,నేరాల నమోదు, సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకుని, పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది కృషి చేస్తున్నారని,నేరాల అదుపుకు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని,పట్టణంలో సైతం నేరాల అదుపు, సమాచారం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి,రాయికల్ ఎస్సై సుదీర్ రావు,ఏఎస్ఐ దేవేందర్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీ యూ డబ్ల్యూ జే ( ఐ జే యు )కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా టీవీ9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే ఎన్నికలలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోసం కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల బాధ్యులు తనపై గౌరవం ఉంచి , ఏకగ్రీవం కోసం అందించిన సహాయ సహకారాలకు , అండగా నిలిచిన తోటి జర్నలిస్టులందరికీ సంపత్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సంపత్ ను పలువురు జర్నలిస్టులతో పాటు, మిత్రులు అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ గా తన సారథ్యంలో జర్నలిస్టు సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంపత్ తెలిపారు.



# ఉద్యోగులందరూ తప్పకుండా భద్రతా ప్రమాణాలను పాటించాలి

## - ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగులందరూ తప్పకుండా భద్రతా ప్రమాణాలను పాటించాలని ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ అన్నారు. ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సైట్ ఆఫీస్ వద్ద సోమవారం 55వ భద్రతా పక్షోత్సవాలను భద్రతా జెండా ఎగురవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై భద్రత జెండా ఎగురవేసి ఉద్యోగులందరితో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ఒక మంచి క్రమశిక్షణ కలిగిన గని అని అన్నారు. అందుకే ఈ గని ఎన్నో బహుమతులను తన పేరు పై నమోదు చేసుకుంటుందని అన్నారు. ఇటీవల 5-స్టార్ రేటింగ్ సాధించి సింగరేణి లోనే రెండవ గనిగా చరితలో నిలిచిందన్నారు. ఈ నెల 12వ తేదీన గనిలో భద్రతా బృందం పర్యటిస్తుందని



తెలిపారు. సింగరేణిలో భద్రత చాలా ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఉద్యోగులందరూ తప్పకుండా భద్రతా ప్రమాణాలను పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ఉదయ్ హరిజన్, యాక్టింగ్ పిఈ నజీర్ అహ్మెద్, భద్రత అధికారి పి.శ్రీనివాస రావు, యూనియన్ ప్రతినిధులు గద్దం తిరుపతి, పిట్ సెక్రెటరీలు ఏఐటియూసి నాయకులు డీటీ రావు, ఐఎన్టియూసి నాయకులు వెంకటస్వామి, డీవైపీఎం వడ్లకొండ సునిల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**- అడ్రియాల గనిలో**

అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు లో 55 వార్షిక రక్షణ పక్షోత్సవాలు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం కొండెం జనార్ధన్ రక్షణ జెండా ఎగుర వేశారు. ప్రతి ఒక్క కార్మికుడు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసరు మాచర్ల రమేష్, పిట్ ఇంజనీర్ బాలరాజు, వెంటిలేషన్ ఆఫీసర్ కటకం కమలాకర్, సీనియర్ పిఒ లట్టి రవిచంద్ర, అధికారులు పెంచలయ్య, అనిల్ కుమార్, అన్వేష్, వెంకటేశ, వేణు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం ఏఐటియూసీ, ఐఎన్టియూసీ పిట్ సెక్రటరీలు ఇప్ప గంగాధర్, మండల కొమురయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు,పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మార్చి 31 లోగా సీపీఆర్ ఎంఎస్ స్కీం లో చేరే అవకాశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం (సీపీఆర్ ఎంఎస్-ఎన్.ఈ) కోల్ ఇండియా బోర్డ్ ఆఫ్ ట్రస్టీల 4వ సమావేశం రాయపూర్ పట్టణంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సీపీఆర్ ఎంఎస్-ఎన్ఈ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ లో తీసుకోబడినవి. సీపీఆర్ ఎంఎస్-ఎన్.ఈ మాడిఫైడ్ స్కీం లో ఇంతవరకు సభ్యులు కాని వాళ్లకు తేదీ 31.3.2025 వరకు స్కీమ్ లో రూ. 60 వేలు కట్టి చేరుటకు చివరగా మరోసారి అవకాశం కల్పించబడినది. కావున పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులు ఈ స్కీం లో సభ్యులు కాని వారు, సగం డబ్బులు చెల్లించి ఐదు లక్షల స్కీమ్ లో ఉన్నవాళ్లు మిగతా డబ్బులు కట్టి రూ.8 లక్షల స్కీం లో సభ్యత్వం తీసుకునే అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. సీపీఆర్ ఎంఎస్-ఎన్. ఈ ట్రస్ట్ బోర్డు దీర్ఘకాలికంగా స్థిరంగా కొనసాగించుటకు ఆర్థికపరమైనటువంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తదుపరి జరిగే మీటింగ్ లో తగిన నిర్ణయం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయం జరిగింది. ఏం ప్యానల్ లేని (ఎంపిక చేసిన హాస్పిటల్స్) చోట వైద్యం చేయించుకున్న అట్టివారికి టారిఫ్ ప్రకారం రీయింబర్స్మెంట్ చేయుటకు నిర్ణయం జరిగింది. సీపీఆర్ ఎంఎస్-ఎన్.ఈ సభ్యుల డేటా ఆన్లైన్ చేసి, స్మార్ట్ కార్డు సభ్యులందరికీ జారీ చేయుటకు వెంటనే తగిన చర్యలు తీసుకొనుటకు నిర్ణయం జరిగింది. సీపీఆర్ ఎంఎస్-ఎన్.ఈ సభ్యులు వైద్య సౌకర్యం తీసుకున్న తర్వాత తగిన బిల్లులను యాజమాన్యానికి అందించిన తర్వాత 45 రోజులు లోగా ఆ ఖర్చులను చెల్లించాలని తగిన సూచనలు ఇస్తూ మరోసారి సర్క్యులర్ జారీ చేయనున్నారు. ఈ సమావేశం సీపీఆర్ ఎంఎస్-ఎన్.ఈ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ చైర్మన్ & డైరెక్టర్ కోల్ ఇండియా వినయ్ రంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డైరెక్టర్ ఫైనాన్స్ ముఖేష్ అగర్వాల్, డైరెక్టర్ పర్సనల్ సీ.ఐ.ఎల్ కేశవరావు, డైరెక్టర్ పర్సనల్ సిసిఎల్ హెచ్ఎం మిశ్రా, జనరల్ మేనేజర్ పర్సనల్ సీ.ఐ.ఎల్ గౌతమ్ బెనర్జీ, బిఎంఎస్ యూనియన్ ప్రతినిధిగా పి. మాధవ నాయక్, ముగ్గురు ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సాహితీ మూర్తులకు సత్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన కూచన మల్లయ్య మహర్షికి ఘనంగా సన్మానించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన సమావేశ మందిరంలో భవాని సాహిత్య వేదిక అధ్యక్షుడు కవి, రచయిత, విమర్శకులు విశ్రాంత ఉపాధ్యాయులు ప్రముఖ పుస్తక సంపాదకులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, నటులు నంది పురస్కార గ్రహీత సాధనాల వెంకట స్వామి నాయుడు అధ్యక్షతన నూరవ పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో భవాని సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ సంపాదకులుగా నూరు పుస్తకాలు అచ్చువేసి ఆవిష్కరణ చేయించారు.ఈ సందర్భంగా కవితలు పంపి వివిధ పుస్తకాలు అచ్చు వేయడానికి సహకరించిన కవులు రచయితలను ఒకే వేదికపై తీసుకువచ్చి అందరిని ప్రముఖులచే సత్కరించారు.ఈ క్రమంలో అమ్మ నాన్న ఓ కవిత, కవన మంజరి, సలాం పోలీసన్న,బాపు బాటలో, సర్వేంద్రియాణాం నయనం ప్రధానం, బాలగేయ సరస్వతి , పుస్తకాల్లో కూచన మల్లయ్య మహర్షి రాసిన కవితలు అచ్చు కావడం వల్ల మల్లయ్య మహర్షికి జ్ఞాపిక, ప్రశంస పత్రం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రముఖ కవి నటుడు సాధనాల వెంకటస్వామి నాయుడు, ముఖ్య అతిథిలుగా ప్రముఖ సినీగేయ రచయిత మౌన మల్లిక్, పూర్వ విశ్రాంత చార్యులు కవి, గండ్ర లక్ష్మణ్ రావు వివిధ రాష్ట్రాల సాహిత్య కారులు, తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వచ్చిన కవులు రచయితలు సుమారు 120 మంది లబ్ధప్రతిష్టులైన సాహితీ మూర్తులు హాజరుకాగా భవాని సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్,కార్యదర్శి వి ఎల్ భవాని ఆధ్వర్యంలో అందరిని సత్కరించారు.

# అంతర్గాం తహశీల్దార్‌కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ ను మీసేవ మండల శాఖ అధ్యక్షుడు చానకొండ సురేష్, చల్లా శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. తూము రవీందర్ ఇటీవల అంతర్గాం తహశీల్దార్ గా బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ అవినీతి శాఖ వారికి పట్టుబడ్డారు. దీంతో మంథని ఆర్డీఓ కార్యాలయంలో డివోగా పనిచేస్తున్న తూము రవీందర్ ను అంతర్గాంకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తూము రవీందర్ అంతర్గాం తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటి నరీ కాలనీ లోని ఐఎన్టీ యూసీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.తిరుపతి యాదవ్, కోట రవీందర్ రెడ్డి, తోట చంద్రయ్య, బర్ల శ్రీనివాస్, కండె పోశం, కొప్పుల గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## - ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య, గంభీరావుపేట**



మండల కేంద్రంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ నిర్వహించి తెలంగాణ స్తూపం వద్ద ప్రధాన రహదారిపై సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, నాయకులు రామచెంద్ర రెడ్డి, ఎడబోయిన ప్రభాకర్, జంగం రాజు, గౌరీ శంకర్, రాజశేఖర్, లచ్చయ్య, పరశురాములు, మల్యాల రాజవీర్ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 78వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాలయ ముందు భాగం నుండి ర్యాలీగా బయలు దేరి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన స్టేజిపై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, మున్సిపల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు బింగి మహేష్, కనికరపు రాకేష్, పీర్ హమ్మద్, పులి రాంబాబు గౌడ్, చిలుక రమేష్, నాగుల విష్ణు ప్రసాద్, కూర దేవయ్య, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

**- లీగల్ సెల్ ఆధ్వర్యంలో**



వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిమా నాసారి, వేములవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అవధూత రజినీకాంత్, మాజీ అధ్యక్షులు వేముల సుధాకర్, సీనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజూరి రమేష్,బొడ్డు ప్రశాంత్ కుమార్, గొంటి శంకర్, నాగుల సంపత్, జెట్టి శేఖర్, మహేష్, అన్నపూర్ణ, మొగిలి సుజాత, పద్మ, మమత పాల్గొన్నారు.

# తెలంగాణ బయోసైన్స్ ఫోరం

# మండల స్థాయి టాలెంట్ టెస్ట్ విజయవంతం

**సూర్య,ఇల్లంతకుంట**



మండల స్థాయి బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ సోమవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజయవంతమయింది. ఇంచార్జి ఎంఈఓ తిరుపతి, ఇల్లంతకుంట, గాలిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం ప్రేమలత.మేకల పావని లు కలిసి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి ఎం ఇ ఓ తిరుపతి మాట్లాడుతూ వివిధ సబ్జెక్టు ఫోరంల ద్వారా నిర్వహించ బడుతున్నటువంటి ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థులు ఉపయోగించుకొని వార్షిక పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపు నిచ్చారు. వార్షిక పరీక్షలకు ముందు ఈ టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసన స్థాయిలను వారు అంచనా వేసుకోవడా నికి వీలు కలుగుతుందని, ఇది ఒక మంచి ప్రయత్నమని టెస్ట్ నిర్వహణకు ఏర్పాటు చేసినటువంటి బయలాజికల్ సైన్స్ ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లాకి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఇటీవల నిర్వహించినటువంటి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడ్డ ఇల్లంత కుంట,గాలిపల్లి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిబిఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కే.మల్లారెడ్డి, ఎం.రాజు, టిబిఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు వి.మహేష్ చంద్ర, జిల్లా సెక్రెటరీ యాద రవి, ఉపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి, రాములు, రమేష్, సంగీత వాణి, ప్రేమలత సిఆర్పిలు నర్సయ్య, మల్లేశం, హేమ, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిల సమస్యల గురించి వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంచాయతీ కార్యదర్శులు టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గౌరవ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ లకు కలిసి పంచాయతీ కార్యదర్శులు గత కొన్ని నెలలుగా సర్వేలు, ఇతర శాఖలకు సంబంధిం చిన విధులు నిర్వహిస్తూ ఎదుర్కొంటున్నటు వంటి పని ఒత్తిడి, సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వినతి పత్రంలో పంచాయతీ కార్యదర్శులకు విధులు, సర్వేలు కేటాయించేటప్పుడు వాట్సాప్ మెసేజ్లు, జూమ్ మీటింగ్ ల ద్వారా కాకుండా సర్కిలర్ ద్వారా మాత్రమే ఆదేశాలు జారీ చేయాలని కోరడమై నది. సర్వేలు చేస్తున్నప్పుడు సెలవు దినాలలో మినహాయింపు ఇవ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో చేయాల్సివస్తే వాటి సెలవులను తదుపరి రోజుల్లో వాడుకునే వెసులుబాటు(కంపెన్సేటరీ లీవ్స్)



ఇవ్వాలని కోరడమైనది .ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామపంచాయతీలను పెద్ద సంఖ్యలో దరఖా స్తులు వచ్చినందున తగినంత సమయం ఇవ్వా లని, టార్గెట్లు పెట్టి ఇబ్బంది పెట్టరాదని, సర్వే చేసినందుకు తగినంత పారిశ్రామిక పారితోషికం ఇవ్వాలని కోరడమైనది.ఇందిరమ్మ ఇండ్ల అర్హు లను గుర్తించుటకు ఇందిరమ్మ గ్రామస్థాయి కమిటీలకు అప్పగించాలని కోరడమైనది.జేపీఎస్ ల నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఓపిఎస్లను జెపిఎస్లుగా మార్చాలని, క్యాడర్ స్టంట్ మరియు ప్రమోషన్ వంటి అంశాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడమైనది. గ్రామపంచా యతీ నిర్వహణ ఖర్చుల భారం మొత్తం పంచా యతీ కార్యదర్శులు భరిస్తున్నందున ప్రభుత్వము వెంటనే స్పందించి గ్రామపంచాయతీ రావాల్సిన టువంటి నిధులను విడుదల చేయాలని కోరనై నది. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ మీ యొక్క సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా మని సానుకూలంగా స్పందించినారు. ఈ కార్య క్రమంలో హర్మిందర్ సింగ్ టీఎన్జీవో కేంద్ర సంఘం బాధ్యులు, గోదారి అజయ్ టిపిఎస్సి ఎఫ్ జిల్లా అధ్యక్షులు, రమేష్ జిల్లా కార్యదర్శి, సుస్మిత అసోసియేట్ కార్యదర్శి, రాకేష్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, కిరణ్ కుమార్ రాష్ట్ర ఈసీ మెంబర్, చవలాల్, లావా రెడ్డి, మమత, మధుమిత, సల్మాన్ ఖాన్, రాజు, జయరాజు, చంద్రశేఖర్, కార్తీక్, సంపత్, రామ్కి, అంజన్న, జనార్ధన్, ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**- సిరిసిల్లలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర కలను నిజం చేసింది తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి నేతృత్వంలో సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాలేజీ గ్రౌండ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కానీ,కెసిఆర్ చేసిన అరపూట దీక్షతో కాదని అన్నారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు పార్టీకి




నష్టమైనా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన త్యాగశీలి సోనియా గాంధీ అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్చుకోలేక కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో భూములను కబ్జా చేయడంతో పాటు ఇసుకను దోచుకుపోయారని, పంచభూతాలలో వేటిని వదలకుండా కబ్జా చేశారని బిఆర్ఎస్ నాయ కులపై ధ్వజమెత్తారు. కేటీఆర్ నాయకత్వంలో సిరిసిల్లలో ఆలీబాబా 40 దొంగలుగా బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో దోపిడీకి పాల్ప డ్డారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వారి దోపిడీకి అడ్డుకట్ట వేస్తోందని వ్యాఖ్యానిం చారు. ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే 57 వేల ఉద్యోగాలను ఇచ్చి దేశంలోని తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను కేకే మహేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజరిక పోకడలు ఉన్న పాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించి ఒక చాకలి ఐలమ్మ, ఒక కొమురం భీమ్ల స్ఫూర్తితో సగటు తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం గా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత,జిల్లా నాయకులు గడ్డం నరసయ్య, బొప్పు దేవయ్య, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,ఆకునూరి బాలరాజు, సూర దేవరాజ్, కత్తెర దేవదాస్, ఎండి కాజా ,కోడం అమర్, పిట్టల శ్రీకాంత్, మహిళా నాయకులు కల్లూరి చందన, ఆడెపు చంద్రకళ,గోనె శరణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య కోసం బాలికలు దరఖాస్తు సమర్పించాలి

**సూర్య మంథని**



మంథని పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినే టర్ దయా అరుణ మాట్లాడుతూ విద్య వలన కలిగే ప్రయోజనాలను గురిం చి వివరిస్తూ, చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారిలో ఉత్సాహవంతులైన మహిళా విద్యార్థినిల నుండి ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తు లను స్వీకరించారు. ఇంకా ఎవరైనా పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మధ్యలోనే విద్యను మానేసిన వారికి తిరిగి ఉన్నత విద్యను కొనసాగించడం కొరకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని చదువుకోవాలని ఆసక్తి కలిగిన విద్యార్థినిలు ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తు చేసుకోవాలనుకున్న విద్యార్థినిలు దరఖాస్తుతో పాటు గతంలో చదివిన విద్యార్హత సర్టిఫికెట్స్ టి.సి, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని సంబంధిత అధి కారులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుమలత, మంథని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుమార్, సాధి కారత కేంద్ర ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య రాణి, అంగన్వాడీ సూపర్వైజర్ రజిత, ముస్త్యాల అంగన్వాడీ టీచర్ నాగమణి, విద్యార్థినీలు వారి తల్లితండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య కోనరావుపేట**



కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చి తెలంగాణ ప్రజలను అవమాన పరుస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి తో పాటు పలువురు నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు.రాష్ట్ర సాధనలో భాగంగా రాష్ట్రమంతటా తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ విగ్రహ రూపాన్ని మార్చడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ లు సంకినేని రామ్మోహన్ రావు,బండ నర్సయ్య,ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మందాల శ్రీనివాస్,అరె మహేందర్,బొజ్జ మల్లేశం, కచ్చకాయల మహేష్, దొంతరవేని శ్రీనివాస్ గౌడ్,జిన్నా అనిల్,జవ్వాజి రవీందర్,నరేష్,తీగల శ్రీనివాస్,పొన్నం పర్శరాములు,మాదాసు భూమయ్య, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు అక్రమం

**సూర్య జూలపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో పల్లెల ప్రగతి పథంలో తమ వంతు సేవలం దిస్తూనే గ్రామంలోని అభివృద్ధి పనులైన సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు హైమస్ లైట్లు పంచాయతీ భవనాలు స్మశాన వాటికలు కుల సంఘాల భవనాల పాఠశాలల నిర్మాణాలు చేపట్టి బిల్లులు రాక సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర సర్పం చుల ఫోరం పిలుపు మేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరం దుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో జూలపల్లి, ఎలిగేడు మండలంలోని ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులను, మహిళా సర్పంచుల భర్తలను పోలీ సులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా మాకు ఉన్న ఆస్తు లు అమ్మి, అప్పులు తెచ్చి గ్రామంలోని అభివృద్ధి పనులు చేశామని ప్రభు త్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన కూడా పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడం కక్షపూరితమే అన్నారు.మాజీ సర్పంచులు బిల్లులు రాక అప్పుల పాలై తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రభు త్వం ఇప్పటికైనా పాత బకాయిలను వెంటనే చెల్లించాలని మాజీ సర్పం చులు డిమాండ్ చేశారు.మాజీ సర్పంచులు కుంటూరి రాజయ్య,ఈర్ల మల్లేశం,పొలవేని వీరయ్య, కొండల్ రావు,కొండయ్య,పెద్దాపూర్ మాజీ సర్పంచ్ కంకణాలు భారతి భర్త జ్యోతిబస్ (బిజెపి జిల్లా నాయకులు) ఎలిగేడు మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి భర్త మోహన్ రావు(ఎలిగేడు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు), మాజీ సర్పంచ్ తంగెళ్ళ స్వప్న భర్తకుమార్, మాజీ సర్పంచ్ సౌమ్య తండ్రి లక్ష్మణులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## కోర్టు తీర్పును అమలు పరచండి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్లోని గాంధీ నగర్లో నడుస్తున్న విశ్వ ప్రగతి పాఠశాల యజమాన్యం తమని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని హుజురాబాద్ శ్రీ వెంకట సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు పులి అరవింద్ రెడ్డి ఆరోపించారు. సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లా డుతూ కరోనా సమయంలో తమ పాఠశాల రెన్యువల్ చేసుకోవడంతో, విపిఎస్ పాఠశాల యాజమాన్యం తమను మోసం చేసిందని, తప్పుడు పత్రాలతో నడిపిస్తున్నారని అన్నారు. దీనిపై కోర్టుకు వెళ్ళగా కోర్టు పాఠ శాలను మూసివేయాలని తీర్పునిచ్చిందని అన్నారు. కోర్టు తీర్పు అమలు కాక పోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ముగ్గురు పై కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**సూర్య-గోదావరిఖని:**



పేదలకు సొంతింటి కల నిజం చేసిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తోపాటు ప్రభుత్వ పెద్దల చిత్రపటానికి డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక కిరాయిలు కట్టుకోలేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న తమ బాధలను ఎన్నికల సమయంలో రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ఆయన అధికారంలోకి వచ్చిన ఏడాది లోగా తమకు ఇండ్లు కేటాయించడం సంతోషంగా ఉందని అన్నారు. రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్ లకు చెందిన గత లబ్ధిదారులకు రెండు రోజుల క్రితం 630 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం పట్ల వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాలో టపాసులు పేల్చి, ఒకరినొ కరు స్వీట్లు తినిపించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు, కార్పొరేటర్ ఎండి. ముస్తఫా నాయకులు గట్ల రమేష్, దూళికట్ట సతీష్, మోయిద్ సన్నీతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షురాలుకు సన్మానం

**సూర్య-మానకొండూర్**



ఇటీవల జరిగిన తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా గెలుపొందిన తూంకుంట అక్షయ రెడ్డిని గజ్వేల్ లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. మానకొండూరు మండల యూత్ ఉపాధ్యక్షులు ఎన్నికైన ముక్కెర సతీష్ ను ఆమె శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపాక ప్రభాకర్, నూకల అభినయ్, కోరికంటి వినయ్ ఉన్నారు.

# చేతివ్రాత అందంగా ఉంటేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

## - ప్రతి విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన ప్రోగ్రాం
## - పాఠశాల డైరెక్టర్ రాజా గౌడ్ వెల్లడి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ హై స్కూల్ లో గత పది రోజుల నుండి 2వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు చేతివ్రాత ప్రత్యేక శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ చేతివ్రాత సక్రమంగా లేని విద్యార్థులకు మెలకువలతో కూడిన శిక్షణ ఇస్తూ ఉండటంతో చేతివ్రాతలో మార్పు వస్తుందన్నారు. చదువుతోపాటు అందమైన రాత విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చేతిరాత అందంగా ఉంటే వారి వ్యక్తిత్వం కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అందమైన రాత మన తలరాతలను మారుస్తుందని చేతిరాత ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాజా గౌడ్ అన్నారు.అనంతరం ప్రముఖ చేతివ్రాత శిక్షకుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ చేతివ్రాతను అందంగా తీర్చిదిద్దడానికి శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపాడు. ఓవెల్ ,స్ట్రోక్ ,స్లాంట్ తదితరాంశాలపై 10 రోజుల నుండి శిక్షణ ఇస్తూ ప్రతిఅక్షరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోజుకు గంట సమయం కేటాయించి అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు వ్యాసాలు అందంగా రాయడం నేర్పించామని తద్వారా పిల్లలకు అందంగా చేతివ్రాత అలవాడిందని విద్యార్థులు చక్కగా చేతిరాత నేర్చుకున్నారని ఆనందం వ్యక్తం చేశాడు.ఆనంతరం కొంతమంది విద్యార్థులు మాట్లాడుతూ ఇలాంటి అందమైన చేతివ్రాత శిక్షణ ద్వారా మా చేతివ్రాత ఎంతో మారిందని ఈ వ్రాత మాకు అందమైన భవిష్యత్తును ఇస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆనంతరం చేతివ్రాతలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యరాణి ఉపాధ్యాయులు, సబ్ ట్రేనర్ అజయ్ పాల్గొన్నారు.

## ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా పాలెపు శివరామకృష్ణ

**సూర్య- కోరుట్ల**



స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్రకార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు పాలెపు శివరామకృష్ణ నియామకమయ్యారు. హైదరాబాదులో ఆదివారం 78వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.స్వాతంత్ర్యం కంటే ముందు స్థాపించబడిన ఎస్టీయు సంఘంలో రాష్ట్ర కార్యదర్శిగా సంఘ అభివృద్ధికి, నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని శివరామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వత రెడ్డి,సదానంద గౌడ్ లకుఅలాగే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుమచ్చ శంకర్, బైరం హరికిరణ్‌లకు శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రఉపాధ్యక్షులు శనిగారపు రవి, రాష్ట్ర కార్యదర్శి సీరంచ రవీందర్, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్యజిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు నల్ల సాయి కుమార్,కథలపూర్ మండల అధ్యక్షులు నల్ల రాజ్ కిరణ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రావూఫ్, అఖీల్ అహ్మద్, రాజేష్, ప్రభాకర్,రమేష్ మేకల ప్రవీణ్, నరేష్వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బాబా (18) అనే యువకుడు గ్రామ శివారులోని మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ మస్తాన్ మాచారెడ్డి ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఏడాది క్రితం కడుపులో దెబ్బ తగలడం వలన అప్పటినుండి కడుపునొప్పితో బాధపడుతుండేవాడు.గత 20 రోజుల నుండి విపరీతంగా కడుపునొప్పి రావడంతో గ్రామంలోని ఆసుపత్రిలో చూపించుకున్న తగ్గకపోవడంతో పెద్ద ఆసుపత్రిలో చూపించుకునే స్తోమత లేక మనస్థాపానికి గురై సోమవారం ఉదయం గ్రామ శివారులోని మామిడి చెట్టుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి షేక్ రఫీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎల్ శ్రీకాంత్ తెలిపారు.

## జీవశాస్త్రంలో విద్యార్థుల ప్రతిభ

**సూర్య,రాయికల్**



రాయికల్‌లో సోమవారం మండల స్థాయి జీవశాస్త్రం ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి పారిపెల్లి సుప్రజ ఇంగ్లీష్ మీడియం విభాగం ప్రథమ బహుమతి సాధించగా,ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని సుగందిక ద్వితీయ బహుమతి సాధించింది. తెలుగు విభాగంలో తాట్లావాయి ఉన్నత పాఠశాల విద్యార్థి లక్ష్మి,అల్లీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్ష,వర్ధిని ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు, ఉపాధ్యాయులు కలవకోట కార్తిక్, నరేష్, లక్ష్మికాంతం, రాజేష్, మండల ంలోని సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన దేవత సోనియా

**- జగిత్యాల జిల్లాలో ఘనంగా సోనియాగాంధీ బర్త్ డే వేడుకలు**

**సూర్య జగిత్యాల**



60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహానీయురాలు తెలంగాణ దేవత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీకి పాలాభిషేకం చేసిన నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా బుగ్గారంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించిన పిదప కేక్ కట్ చేసి సోనియాగాంధీ బర్త్ డే వేడుకలను నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు కొత్త మోహన్,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, దుర్గయ్య, గాజుల రాజేందర్, హనుమండ్ల జయశ్రీ, బీరం రాజేష్, తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, ఎన్నం మదూకర్ రెడ్డి, ద్యావర శ్రీనివాస్, పొగళ్ల శ్రీనివాస్ రెడ్డి, క్యాతం మల్లయ్య, పిప్పరి అనిత, నగునూరి నర్సాగౌడ్, సిగిరి అంజిత్, తాండ్ర అశోక్ రావు, జక్కుల శ్రీనివాస్,గట్టు గంగయ్య, గాదె ప్రభాకర్,చల్ల తిరుపతి, బుర్ర రమేష్,మ్యాకల భీమేష్, రేంటం శ్రీధర్, అహ్మద్ షరీఫ్, జంగ శ్రీనివాస్, కరేండ్ల మదన్, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం**

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను అర్థం చేసుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అను కూలమని ప్రకటించిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు.సోమవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ కోరుట్ల నియో జకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, కృష్ణ రావుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కేక్ ను ఆయన కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, పన్నాల మాధవ రెడ్డి, లక్ష్మారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ సంతోష్ రెడ్డి, తుమ్మనపల్లి రాంప్రసాద్, షేక్ మహమ్మద్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, నాయిని సురేష్, పూదరి నర్స గౌడ్, ముఖిమ్, బత్తుల భరత్, జాకీర్, బర్ల సూరి, దేవులపల్లి శంకర్, అరుణ్, ఉల్లెందుల రమేష్, పొన్నాల ఎల్లేష్, గుండు గోపాల్ సుంకే ప్రసాద్,మిట్టపల్లి భూమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత జ్ఞాపకాలు...
## 2005లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ ఐఎన్టియుసి కార్యాలయంలో 2005వ సంవత్సరంలో ఐఎన్టీయూసీ యూనియన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన పాత జ్ఞాపకాల ఫోటో ఇది. అప్పటి ఐఎన్టీయూసీ నాయకులు గౌతమ్ శంకరయ్య, బుడిగే రాజేశం, భూపతి రాజయ్య, కోరుకొప్పుల రాజమౌళి గౌడ్, గంధం సత్యనారాయణ, కొలిపాక సత్తయ్య, కోరుకొప్పుల రాంగోపాల్, వేగోళపు సత్యనారాయణ వంటి పాత తరం నాయకులను గుర్తు చేసే పాత ఫోటో అని చెప్పవచ్చు.

**పీ వీ రావు,**
**సూర్య, సెంటినరీ కాలనీ**

## మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ ఇంచార్జిగా పూదరి కిషన్

**సూర్య-పెద్దపల్లి రూరర్**



మున్నూరు కాపు సంఘం పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జిగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పూదరి కిషన్‌ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తెలిపారు. ఈమేరకు కిషన్ కు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా దేవునిపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కిషన్ ను ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అనుమాల మహేష్, గ్రామ శాఖ అద్యక్షుడు తోట కాంతయ్య, దాసరి రాజేశం, గురిజాల లక్ష్మయ్య, గాండ్ల రవి, గురిజాల తిరుమలేష్, తోట రమేష్, నర్సింగం, గురిజాల రాజు, రాజయ్య, గాండ్ల సదయ్య, సతీష్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ గ్రామ స్థాయి పోటీలు ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల చింతకుంట మండల కొత్తపల్లిలో సిఎం కప్ గ్రామ స్థాయి పోటీలను క్రీడా పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాండ్ర శోభారాణి, SGF జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్,TGSWRS/Jr College సుష్మా ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయిల్స్ స్థానిక పాఠశాల విద్యార్థులు చింతకుంట గురుకుల పాఠశాల బాలికలు గ్రామ యువకులు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ ఆటలతో మానసిక వికాసం శారీరక ఆరోగ్యం క్రీడలు దోహదపడతాయని అన్నారు. జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ 2036 లో ప్రపంచ ఒలంపిక్స్ భారతదేశంలో నిర్వహించాలని అట్టి ఆటలకు హైదరాబాద్ 2500 ఎకరాలలో క్రీడా యూనివర్సిటీని నెలకొల్పాలు సంకల్పంతో రాబోయే ప్రపంచ ఒలంపిక్స్ లో ఉండాలని ఆకాంక్షను పల్లె నుండి ప్రపంచ స్థాయికి క్రీడల్లో ముందుండాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలి

**- జగిత్యాల డి.ఎస్.పి.రఘు చందర్**

**సూర్య, రాయికల్**



శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసులు పనిచేయాలని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అన్నారు. రాయికల్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, నేరాల నమోదు, సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకుని, పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసారు. అనంతరం పాత్రికే యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది కృషి చేస్తున్నారని,నేరాల అదుపుకు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని, పట్టణంలో సైతం నేరాల అదుపు, సమాచారం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, రాయికల్ ఎస్సై సుదీర్ రావు, ఏఎస్ఐ దేవేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్థ పై మల్టి డిపార్టుమెంట్ల టీం లతో అవగాహన కల్పిస్తాం

## - ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ పై మల్టి డిపార్టుమెంట్ల టీం లతో అవగాహన కల్పిస్తామని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఈ నెల 10 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ యొక్క స్థితి గతులను గురించి, ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు రూపొందించిన ఈ కార్యక్రమం పై ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య కాన్ఫరెన్స్ హాల్ నందు మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు




కావాలని, 8 గంటలు రక్షణ కు పెద్దపీట వేస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి, వినియోగదారులకు అవసరమైన నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయాలి సింగరేణియులు అందరూ నాణ్యత మరియు భద్రతా ప్రమాణాలను అధిక ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి కంపెనీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలన్న మరియు లాభాల బాటలో పయనించాలన్న 2024 25 సంవత్సరంలో మనకు నిర్దేశించుకున్న 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యాలు సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రచార మాధ్యమాల ద్వారా అధిక ప్రచారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, ఏరియా ఇంజనీర్ ఎం.నరసింహా రావు, ఐఈడీ డిజిఎం మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఫైనాన్స్ అధికారి తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన సిమ్స్ వైద్య విద్యార్థులు

**సూర్య-గోదావరిఖని**




సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్(సిమ్స్) వైద్య కళాశా లకు చెందిన విద్యార్థులు ఇటీ వల పంజాబ్ రాష్ట్రం చండీగఢ్ లో జరిగిన 50వ జాతీయ బయో కెమిస్ట్రీ సదస్సులో ప్రతిభ కనబరిచారు. కళాశాల బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ వర్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులు సల్వాజి రిషి రావు, హర్షవర్ధన్, సాత్విక్, అభిరామ్, సుదీప్, సృజన, అనూష, అన్ను న్యూరో బయో కెమిస్ట్రీ విటమిన్-డి, హెవీ మెంటల్ టాక్సిసిటీ పై చేసిన పరిశోధనలను సదస్సులో ప్రదర్శించారు. వీరి ప్రదర్శనను వీక్షించిన జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, నిపుణులు విద్యార్థులను అభినందిం చారు. జాతీయ స్థాయి సదస్సులో పాల్గొని ప్రతిభను చాటి తమ కళాశా లకు గర్వకారణంగా నిలిచిన వైద్య విద్యార్థులను, వారికి దశనిర్దేశించేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ వర్ధన్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, అధ్యాపక బృందం అభినందించారు. తాము ఇలాంటి సదస్సులో పాల్గొనడానికి ప్రోత్సహించిన ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్‌లతో పాటు కళాశాల అధ్యాపక బృందానికి ఆ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## నియోజక వర్గ ప్రజలను మోసం చేసిన రమేశ్ బాబును అరెస్టు చేయాలి

**- మండల కాంగ్రెస్ నాయకులు**

**సూర్య - కథలాపూర్**



దేశాన్ని,అత్యున్నత న్యాయస్థానాలను, నియోజక వర్గ ప్రజలను మోసం చేసిన వేముల వాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ను అరెస్టు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 15 ఏళ్లుగా వేములవాడ నియోజక వర్గ ప్రజలను మోసం చేసిన జర్మనీ బాబు రమేశ్ బాబు భారత దేశం కాదని, ఆయన జర్మనీ పౌరసత్వం కలిగి ఉండి దేశాన్ని ఫేక్ సర్టిఫికెట్ లతో మోసం చేశాడని ఉన్నత స్థానం సోమవారం తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. 15 ఏళ్లుగా మా నాయకుడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే పై చేసిన పోరాటం ఫలించిందని, న్యాయం గెలిచిందని, పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలకు మోసం చేసిన జర్మనీ బాబు ను అరెస్టు చేసి కఠినంగా శిక్షను అమలు చేయాలని కోరారు. జై ఆది శ్రీనివాస్ అంటూ టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్య నారాయణ, వేగ్యారపు శ్రీహరి, కాటి పల్లి భూమరెడ్డీ, వాకిటి రాజ రెడ్డి, ఆకుల శంకర్, మండలోజి నరేష్, ఆకుల నారాయణ, వర్ది నేని లింగా రావ్, బజాజ్ మహేష్,మోయిాన్, రే హన్, బోదాసు నర్సయ్య, వేముల కృష్ణ, తదితరులు ఉన్నారు.

## మానకొండూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజీనామా

**సూర్య-మానకొండూర్**



మానకొండూరు నియోజవర్గం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆప రాజు శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్ష పదవికి సోమవారం రాజీనామా చేస్తూ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణకు లేఖ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. తన వ్యక్తిగత కారణాలవల్ల పదవికి రాజీనామా చేస్తున్నట్లు అపరాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయలు ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,జిల్లా నాయకులు గంగాధర్, రుక్మిణీ,నందు గౌడ్,డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, వెంకన్న అజీమ్ నాగభూషణం,ప్రభాకర్ రెడ్డి,నాగరాజుప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు బొర్ర రవీందర్, రాస రవీందర్ రెడ్డి,అవదూత శ్రీధర్, పల్లె రవీందర్ రెడ్డి,మంతెన మల్లేశం,రామచంద్రము గౌడ్,కార్తిక్ గౌడ్, సూర్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య-మానకొండూర్**



స్వరాష్ట్రం కలను నిజం చేసిన తెలంగాణ ప్రదాత ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మానకొండూరు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేసి సోనియాగాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి ప్రత్యేక చొరవ చూపించి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల దశాబ్దాల కళ, ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ స్పైర్ అవార్డులలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇటిక్యాల విద్యార్థిని

**సూర్య,రాయికల్**



ఇన్ స్పైర్ మానక్ 2023-24 అవార్డుల జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన భేతి రశ్మిత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమల దారి సదాశివ్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం బేటి రశ్మితను, గైడ్ టీచర్ ముక్కెర శేఖర్,గాజెంగి రాజేశం లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇటిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ సామల వేణు, ఎంపీటీసీ కొమ్ముల ఆది రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తాలుక లావణ్య,ప్రముఖ సామాజిక వేత్త మాజి ఎంపిపి కాటి పెల్లి గంగారెడ్డి, విడిసి చైర్మన్ గంగారెడ్డి యాదవ్,మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,కంటె విష్ణు లు విద్యార్థినిని,గైడ్ టీచర్ ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విషయాన్ని ఇన్స్పిరేషన్ గా తీసుకొని ముందు ముందు మరిన్ని విజయాలను సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజంగి రాజేశం, టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఉపాధ్యాయులు హనుమంతరావు,జియావుద్దీన్,ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత,శ్రీలత,నీరజ, ముజాహిద్,నాగలక్ష్మి ,లింగయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ అగ్ర నేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, యువజన మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,యువజన మాజీ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, యూత్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కోటి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోలకాని మారుతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు దిండు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, కంచర్ల లక్ష్మణ్ చారి, ముత్యాల నర్సింహారెడ్డి, కటకం వినయ్, తాళ్ల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ప్రదాత జన్మ దిన వేడుకలు

**సూర్య - కథలాపూర్**

60ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణా ప్రదాత, తెలంగాణ తల్లి అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఆనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెదలు సత్యానారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెగ్యారపు శ్రీహారి, ఎ ఎం సి డైరెక్టర్ లు వాకిటి రాజరెడ్డి,ఆకుల శంకర్, మండలోజి నరేష్, రమేశ్ నాయక్, పార్టీ నాయకులు వర్దినేని లింగారావు, బజాజ్ మహేష్, కాటిపల్లి భూమరెడ్డి, ఆకుల నారాయణ, పబ్బ శ్రీనివాస్, రేహాన్, మొయినుద్దీన్, బూపెల్లి సాయాబు, సతీష్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే

**3.సూర్య మల్యాల..**



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల సుమన్ అనారోగ్యంతో మృతి చెందాడు సోమవారం చొప్పదండి మాజీఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సుమన్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్ పోతారం నూక పల్లి సింగల్ విండో చైర్మన్‌లు సాగర్ రావు మధుసూదన్ రావు బిఆర్ఎస్ నాయకులు అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని శివాలయం లో ఎంమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నాయకత్వంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అద్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు. శివాలయంలో సోనియా గాంధి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి నిరుపేదలకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో హుజూ రాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్



ఎండీ సలీం పాషా,కసుబోజుల వెంకన్న అద్వర్యంలో హన్ మాన్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కసుబోజుల వెంకన్న సాయిని రవి మాట్లాడుతూ సోనియా గాంధి రెండు సార్లు ప్రధానిగా అవకాశాలు వచ్చినా త్యాగం చేసి దేశ ప్రజల సంక్షేమం కోరుకున్న మహనీయురాలని, తెలంగాణ ఇచ్చిన ప్రధాత అని కొనియాడారు ఈ కార్యక్రమం లో 24 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సాయిని రమా,ఎండీ .సలీం పాషా,చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, పోతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,అరుకాల కార్తీక్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,పందిళ్ళ శంకర్,విజయగిరి శ్యాం,గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్, గడ్డం రమేష్,అకినపెల్లి మహేందర్, కటుకోజ్వల శ్రీనివాస్, సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. తెలంగాణ కోసం సోనియా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ గూడూరి రాజేశ్వరి, పిఏసిఎస్ చైర్మన్ కౌరు సుగుణాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్, సొల్లు బాబు, మేకల తిరుపతి, కొలిపాక శంకర్, మిడిదొడ్డి రాజు, తుమ్మనపల్లి కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, కాజీపేట శ్రీనివాస్,



ఆలేటి సుశీల, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, సందమల్ల బాబు, దుబాసి బాబు, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎర్ర రవీందర్, ఎర్ర రమేశ్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఖాలీద్ హుస్సేన్, సమ్మెట సంపత్, సాంబయ్య, కిరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బండ నవీన్, మేకల రాజు కుమార్, కడారి తిరుమల, రాం శంకర్ గౌడ్, మండ సాయి, గంట కిరణ్ రెడ్డి, ఎండి. అఫ్సర్, ఎండి. చాంద్ పాషా, ఎండి. ఇమ్రాన్, టేకుల శ్రావణ్, మల్లీశ్వరి, పుల్ల రాధ, రిబ్కా రేణుక, సునీత, ఎండి. సాధిక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రేణికుంట్ల సందీప్, చిట్యాల రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

**-ఆసుపత్రిలో పండ్ల పంపిణీ.....**

సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసిన అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్, అసెంబ్లీ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్, శనిగరం తరుణ్ కుమార్, రాజ్ కుమార్, సందీప్, విష్ణు, అరుణ్, పంజాల రాజు, నాయకులు టేకుల శ్రావణ్, సంపత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ మార్గంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి..

### - ప్రజావాణిలో సోమిడి వేణు ప్రసాద్ వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు నూతనంగా నిర్మించిన రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైనర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడి ప్రాంతంలో కొత్తగా నిర్మించిన రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు దాదాపు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో అనేక పాఠశాలలు ఉన్నాయని , రహదారి మీదుగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు అతివేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడి రహదారిలో పాఠశాలలున్న ప్రాంతంలోని రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైన్స్ ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు.

## విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

**సూర్య తిమ్మాపూర్**



ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా గోల్కొండ హస్తకళల ఫిలిగ్రీ, తెలంగాణ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి సంస్థ ఎల్ఎండి కాలనీ వారు హస్తకళలు వాటి ప్రాధాన్యత పైన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరాంకుశం శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాసరచన పోటీలు విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందిస్తాయని చిత్రలేఖన పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తాయని ఇలాంటి కార్యక్రమాన్ని రూపొందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో హస్తకళ డిపార్ట్మెంట్ మేనేజర్ మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## అవినీతిని నిర్మూలిద్దాం - దేశాన్ని అభివృద్ధి చేద్దాం

**సూర్య కరీంనగర్ టౌన్**



హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని " అవినీతిని నిర్మూలిద్దాం దేశాన్ని అభివృద్ధి చేద్దాం" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను రిటైర్డ్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. అనంతం సీతారాంపూర్ లోని తన గృహంలో ఆవిష్కరిం చినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి ఏ రూపంలో ఉన్న దానిని నిర్మూలించాలని, ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, నాయకులు తమ కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించాలని తెలిపారు.రాష్ట్ర దేశ అభివృద్ధి అవినీతిని అరికట్టినప్పుడే సాధ్యపడుతుందని చెప్పారు. గత 10 సంవత్సరాల నుండి హమ్ సంస్థ వారు అవినీతి నిర్మూలనకు కృషి చేస్తున్నరు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదం చేస్తున్నాయని కొనియాడారు. అలాగే ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో పని తీసుకోవడం మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని ఎవరు అడ్డుకున్న టోల్ ఫ్రీ నెంబర్ 1064 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతిని అంతం చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనపురి సాగర్, డాక్టర్ జి. శ్రీనివాస్,గోగురి శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, రమణ, వేణు గోపాల్ శర్మ, ఆర్యన్ కళ్యాణ్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎంఈఓకు వీడ్కోలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల విద్యాధికారి కార్యాలయంలో ఇటీవల బదిలీ అయిన మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ వేణు కుమార్ చొప్పదండి మండలానికి ఎంతో సేవ చేశారన్నారు. వారి హయాంలో పాఠశాలలో చాలావరకు మెరుగుపర చడం జరిగిందని అలాగే విద్యార్థుల ఎన్రోల్మెంట్, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలలకు మౌలిక వసతులకు సంబంధించిన అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

## గామ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక, ఆహార భద్రత

**సూర్య, చొప్పదండి**

గామ ఫౌండేషన్ సీఈఓ దుర్గా ప్రసాద్ ఆదేశాలు మేరకు గామ ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు సోమవారం గామా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు నర్సయ్య పౌలు, చొప్పదండి ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ ఆధ్వర్యం లో ఆహారభద్రత, ఆర్థిక భద్రత లో అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం లో ఆహార భద్రతలో 80 కుటుంబాలకి నిత్యావసర సరుకులు, 20 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 1000 రూపాయలు చొప్పున ఆర్థిక భరోసా మొత్తం 20వేలు అందించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, మున్సిపల్ కౌన్సిలర్ పెరుమండ్ల గంగయ్య, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిజనపురం చందు,మాజీ సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి,ఐలయ్య,ఎన్నం మునీందర్, తుకారం,గంగాధర మండల ఎంసిఓ గజ్జెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 18వ సారి పదునెట్టాంబడి మహా పడి పూజ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన ఎన్నం మునిందర్ నారికేళ స్వామి ఇంటి వద్ద మహాపడ పూజ కార్యక్రమం గురు స్వామి గొల్లపల్లి శ్రవణ్ కుమార్ , శ్రీ వెంకటేశ్వర మణికంఠ అయ్యప్ప దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ ఫాలోజ్ చరణాచార్యులు చేతిల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలాధార గత 18 సంవత్సరాల నుండి నిర్విరామంగా వేసుకుంటూ ఈ సంవత్సరం నారికేళ స్వామి ఎన్నం మునిందర్ గురుస్వామి దివ్య పదునేట్ట%శీ%బడి మహా పడిపూజ కార్యక్రమం అభిషేకాలు, పేటతుళ్ళి ఆటలు, భజన కార్యక్రమలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, స్వాములు కత్తి రమేష్, సింహాచలం హరిక్రిష్ణ, మునిగాల సుధాకర్, పోరండ్ల భాస్కర్, దండె లింగన్న భజన కళాకారులు స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సిఎం కప్ క్రీడా ఉత్సవాలు

**సూర్య, వీణవంక**



సిఎం కప్ క్రీడా ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమ వారం వీణవంక గ్రామ స్థాయిలో భాగంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడలు నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 11, 12వ తేదీలలో మండల స్థాయి పోటీలు వీణవంక పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతాయి కాబట్టి మండలంలో ఉన్న వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొని సీఎం క్రీడా కప్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్జీఎఫ్ సెక్రటరీ పోతన శ్రీనివాస్, వీణవంక గ్రామ కార్యదర్శి యశోద, సీనియర్ క్రీడాకారుడు ముజామిల్ పాల్గొన్నారు.

## సీఎం కప్పు క్రీడల మండల స్థాయి ఎంపిక పోటీలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలంలోని బాల బాలికలకు మండలస్థాయి స్థాయిలో సీఎం కప్పు క్రీడల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు రాము తెలిపారు. ఈనెల 10వ తారీకు నుండి 12వ తారీకు వరకు వేరువేరుగా బాలురు తమ బాలికలకు వివిధ క్రీడలలో ఎంపిక జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న కబడ్డీ కోకో , వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. 11న, బాలికలకు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు ఉంటాయన్నారు. 12న బాల,బాలికలకు కలిపి యోగా అట్ థె లెట్, ఫుట్ బాల్ పోటీలు ఉంటాయాన్నారు. వివరాల కోసం ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ ను 9441700892 కు సంప్రదించాలని కోరారు.

## మాజీ ఎంపిపి భర్త అంత్యక్రియల్లో పాల్గొన్న బారాస నాయకుల

**సూర్య - కథలాపూర్**



మాజీ ఎంపిపి జవ్వాజి రేవతి భర్త గణేష్ ఆనారోగ్యంతో మరణించగా సోమవారం గంభీర్ పూర్ లో భారాస నాయకులు మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. మృతుని భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించి, ఆనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, సాగర్ రావు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, భారాస నాయకులు కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సూచనలతో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ శుభాకాంక్షలను తెలియజేస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆమెను నిజమైన ఛాంపియన్అని కొనియాడారు. ప్రజా జీవితంలో గాంధీ చేసిన కృషి లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిందని



అన్నారు. అత్యధిక కాలం కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేసిన సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్గా కొనసాగుతున్నారని ,ప్రజా జీవితంలో ఆమె చేసిన సహకారం మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చిందని,మహిళల సాధికారత, సామాజిక న్యాయం మరియు సమ్మిళిత వృద్ధిని కాంపియన్ చేయడం, ఆమె దృష్టి మిలియన్ల మంది అట్టడుగు ప్రజల అభ్యున్నతికి మరియు భారతదేశ సంక్షేమ రాజ్యాన్ని బలోపేతం చేయడానికి దారితీసిందని, కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, యూపీఏ ఛైర్పర్సన్గా ఆమె సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని, ఆహార హక్కు నుండి విద్యా హక్కు,సమాచార హక్కు వరకు–ఈ మైలురాయి చట్టాలు భారతదేశ రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక దృశ్యాన్ని పునర్నిర్మించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సోనియాగాంధీ సహకారంతోనే తెలంగాణ ఏర్పాటు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ సహకారంతోనే ఏర్పడిందని కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, నాయకులు మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, మొగిలి సదానందం, సొన్నాయి టెంకం శివరామకృష్ణ, కూస సతీష్, ఏనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, ఉప్పుల శ్రావణ్ కుమార్, కొల్లేటి అశోక్,కొనుకటి శ్రీకాంత్, ఎండి రసూల్, రాజేందర్, శ్రీశైలం గౌడ్, రవి, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బయాలజికల్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను మండల బాధ్యులు టి శంకర్ జి మల్లేష్ ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి టాలెంట్ టెస్ట్ లో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల రొంపి కుంట జిల్లా పరిషత్ పాఠశాల జూలపల్లి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ నిలిచిన ఆర్.శ్రీవేణి ( కమాన్ పూర్ పాఠశాల) ద్వితీయ స్థానంలో (వి వరుణ్ జిల్లా పరిషత్ పాఠశాల జూలపల్లి) లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధికి మూలం సైన్స్ అని ఇటువంటి సైన్స్ టాలెంట్ టెస్ట్ ల ద్వారా పిల్లలకు సైన్స్ పట్ల అభిరుచిని కలిగించి సైన్స్ ప్రాముఖ్యతను తెలుసుకొనేలా మరియు నూతన ఆవిష్కరణలను కనుగొనేలా తయారు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరళ, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పరిమళాదేవి శిరోమణి, ఉపాధ్యాయులు ఈశ్వరరావు, సతీష్, నంబయ్య, మల్లేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్ చేసిన అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**- అందే మారుతి బాపూజీ**

**సూర్య మెట్పల్లి:-**



ఎమ్మెల్యే శంకర్ చేసిన అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జిల్లా అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ డిమాండ్ చేశారు.షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ వెలమ సామాజిక వర్గాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, ఒక బాధ్యతయుతమైన పదవిలో ఉండి చట్ట సభలో సభ్యుడై ఉండి. ఇలాంటి వాఖ్యలు చేయడం బాధాకరమని, ఇలాంటి తొందర పాటు విమర్శలు చేసి కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తేవద్దని, కాంగ్రెస్ పార్టీ అంటేనే కుల మత బేధాలు లేని పార్టీ అని, వెలమ కులస్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ను కోరారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రాంత(రాష్ట్ర) సేవ ప్రముక్ కోమల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ నుండి సేవా కార్యక్రమాల్లో భాగంగా కుట్టు మిషన్ కేంద్రాలు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు మహిళలకు బ్యూటీషియన్ శిక్షణ 150 మంది అనాథ పిల్లలకి ఆశ్రమం ఈ విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, జిల్లా పట్టణ సేవ ప్రముక్ రాజేంద్రప్రసాద్, జిల్లా సహా కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, సహకోశాధికారి అనుగుర్తి శ్రీధర్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, కార్యదర్శి ఎదురుగట్ల పరంధాం, ఉపాధ్యక్షులు తవుటు రామచంద్రం, అశోక్, భూమేష్, అశోక్ రావు, అంకరి సుధాకర్, సంపూర్ణ చారి, ఆచార్య సత్యం జి గాజోజు వర్షిణి ఆరువ లక్ష్మి, బీరెల్లి స్వప్న, నక్క కవిత మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు కు ఓల్డ్ హై స్కూల్ విద్యార్థి ఎంపిక

**సూర్య జగిత్యాల**



ఈనెల ఆరు ఏడు తేదీలలో ఓల్డ్ హైస్కూల్లో జగిత్యాలలో జరిగిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డు 2023–2024 పోటీలలో రాష్ట్ర స్థాయికి ఓల్డ్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న పెద్ది గౌతమ్ రాజ్ తయారు చేసిన ఆటోమేటెడ్ కంట్రోల్ సిస్టం ఫర్ ఎయిర్ పొల్యూషన్ డిటెక్షన్ సిస్టం ఇన్ వెహికల్స్ ఈనెల చివరి వారంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఎంపికైన విద్యార్థికి ఓల్డ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ చంద్రకళ, గైడ్ టీచర్ ఆనందరావు, ఉపాధ్యాయులు విద్యా దేవి, సూర్యప్రకాష్, పద్మ, శ్రీనివాస్, అరుణ, సురేందర్, మల్లికార్జున్, సజీవియ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విజయ్ దివస్

**సూర్య గంభీరావుపేట**

పదకొండు రోజుల ఆమరణ దీక్ష చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించి తెలంగాణ రాష్ట్ర అవతరణ పునాదికి వేసిన కేసిఆర్ తాగఫలమే విజయ్ దేవస్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాప గారి వెంకట స్వామి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేస్తూ నవంబర్ 29న కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష యావత్ దేశాన్ని కుదిపివేసింది. 11 రోజుల దీక్ష ప్రచండశక్తిలా మారి ఢిల్లీ పీఠాన్ని గడగడ వనికించిందని కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటించేలా చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణకు పునాది వేసిన డిసెంబర్ 9ని విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు నాయకులు లింగం యాదవ్ ఎగదండి స్వామి అహ్మద్ వహిద్ శివయ్య కమలాకర్ రెడ్డి ఆనందం రవి అభిలాస్ బండ రమేష్ మిను తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

**- కానిస్టేబుల్ సస్పెండ్**

**సూర్య మల్లాపూర్**

దారి తప్పిన నాలుగో సింహం' అనే శీర్షికణ నేటి దినపత్రిక సూర్యలో సోమవారం ప్రచురించిన కథనానికి జిల్లా ఎస్పీ స్పందించారు. దింతో మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కె. వేణుగోపాల్ సస్పెన్షన్ కి గురయ్యాడు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పలు సమస్యలతో స్టేషన్ ను ఆశ్రయించిన ఫిర్యాదు దారుల నుండి డబ్బులు ఆశించడమే కాకుండా మహిళలతో వ్యక్తిగతంగా అసభ్యకరమైన మెసెజ్ లు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ప్రచురించగా ఉన్నతాధికారులు సోమవారం విచారణ జరిపారు. అనంతరం కానిస్టేబుల్ ను సర్వీసు నుండి సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..

**సూర్య మెట్పల్లి:-**



సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ. ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్య ఎన్ ఎస్ యు ఐ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు విజయ్ పటేల్, కోరుట్ల నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షుడు గద్దల భరత్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పోల్కం శివ, మెట్పల్లి పట్టణ ఉపాధ్యక్షుడు సమీర్ సర్కార్, అతీఫ్,అర్షద్ విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోసిన్...

**- సన్మానించిన కరమ్ చంద్, విజయ్ ఆజాద్**

**సూర్య మెట్పల్లి:-**



ఆన్ లైన్ ఎన్నికల్లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు దివంగత నేతలు కొమిరెడ్డి రాములు, జోతక్కల అనుచరుడు మోసిన్ మైనారిటీ కోటలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గెలుపొందగా సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ చంద్, విజయ్ ఆజాద్ లు ఘనంగా సన్మానించారు. తన విజయానికి సహకరించిన కరమ్ చంద్, విజయ్ ఆజాద్ తో పాటు జిల్లా కాంగ్రెస్ యువజన విభాగానికి మోసిన్ కృతజ్ఞతలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

## ఆర్థిక సహాయం

**సూర్య మల్యాల**

మల్యాల మండలం ముత్యం పేట గ్రామానికి చెందిన చెప్యాల తిరుపతి ఇటీవల ప్రమాదవశాత్తు జారి పడడంతో కాలు ఆపరేషన్ నిమిత్తకు ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం తిరుపతి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన అధ్యక్షులు మర్రి మల్లేశం,బొమ్మకంటి మహేష్, మాజీ వార్డు సభ్యులు ఒళ్లాల మహేష్, గుండెటి సంజీవ్, పెరుమండ్ల శ్రీనివాస్, కోల మహేష్, ఒళ్ళాల మహేష్, తదితరులుపాల్గొన్నారు.

## ఎంపీడీవో మృతికి నివాళి

**సూర్య పెగడపల్లి**

బుగ్గారం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న మాడిశెట్టి శ్రీనివాస్ గత రెండు రోజుల క్రితం మృతి చెందగా సోమవారం పెగడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నదీమ్, తిరుపతి, ప్రవీణ్, నిఖిల్ రెడ్డి, హేమంత్, శివ, మంజుల, అనిత, లావణ్య, పద్మ, కంప్యూటర్ ఆపరేటర్లు ప్రవీణ్,సాయి,కిషోర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

